నేటి దినపత్రిక
# సూర్య
## కర్నూలు | నంద్యాల
సోమవారం 04 డిసెంబర్ 2023 పేజీలు 8

## శ్రీశైలం డ్యాంకు నిలిచిపోయిన వరద నీరు


శ్రీశైలం డ్యాంలో నీటి దృశ్యం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** కృష్ణానది పరివాహక ప్రాంతమైన సుంకేసుల ప్రాజెక్టు నుంచి గత కొద్ది రోజులుగా శ్రీశైల డ్యాంకు స్వల్పంగా ప్రవహిస్తున్న వరద నీరు ఆదివారంనిలిచిపోయింది.కాగా జలాశయం బ్యాక్ వాటర్ ద్వారా కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 2,400 క్యూసెక్కులు, హెచ్ఎన్ ఎస్ఎస్కు 1,013 క్యూసెక్కులు,ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రం విద్యుత్ ఉత్పత్తికి 262 క్యూసెక్కుల నీటిని వినియోగించారు.24 గంటల వ్యవధిలో విద్యుత్ కేంద్రంలో 0.132 మిలియన్ యూనిట్లో విద్యార్థులు ఉత్పత్తి చేశారు. మొత్తంగా శ్రీశైల జలాశయం నుంచి యావరేజ్గా మిగతా 2లో

### ఆర్యవైశ్యులంటే
# కులం కాదు.. ఒక కుటుంబం

- మాజీ రాజ్యసభ సభ్యుడు టి.జి వెంకటేష్
- ఘనంగా ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం.
- కార్తీక మాస వనభోజన మహోత్సవం


మాట్లాడుతున్న మాజీ రాజ్యసభ టీజీ.వెంకటేష్

**కర్నూలు కల్చరల్, మేజర్ న్యూస్ :** ఆర్యవైశ్యులంటే ఒక కులం కాదని.. ఒక కుటుంబంఅని రాజ్యసభ మాజీ సభ్యుడు టి.జి వెంకటేష్ అన్నారు. ఆదివారం నగర శివారులోని గాయత్రీ గోశాలలో ఆర్యవైశ్యులఆత్మీయ సమ్మేళనం.. కార్తీక మాస వనభోజన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టి.జి వెంకటేష్తో పాటు కర్నూల్ టిడిపి ఇంఛార్జీ టి.జి భరత్, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా టి.జి వెంకటేష్ మాట్లా డుతూ ఆర్యవైశ్యులందరినీ ఒక చోట చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. కార్తీక మాసంలో ఇలాంటి గొప్ప కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలిపారు. దేశంలో ఆర్యవైశ్యులకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు మిగతా 2లో


సంఘీభావం తెల్పుతున్న ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు

- భక్తుల రద్దీతో కిక్కిరిసిన శ్రీశైల క్షేత్రం
- మల్లన్న సన్నిధిలో వైభవంగా సాగుతున్న కార్తీక మాసోత్సవాలు
- భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ పూజా వేళల్లో మార్పు
- క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు అల్పాహారం అందచేత
- దేవస్థాన సిబ్బందికి ప్రత్యేక విధులు
- నేడు లక్షదీపోత్సవం-పుష్కరిణి హారతి



### శ్రీగిరి..
# భక్తజనఝురి

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల క్షేత్రంలో కార్తీక మాసోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.కార్తీక మాసం మూడో ఆదివారాన్ని పురస్కరించుకుని క్షేత్రానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.దీంతో క్షేత్ర పురవీధులన్నీ రద్దీగా కనిపించాయి.భక్తులు వేకువజాము నుంచే పాతాళగంగలో పుణ్య



స్నానాలు ఆచరించి స్వామి అమ్మవార్ల దర్శనానికి క్యూలైన్లలో బారులు దీరారు.భక్తుల రద్దీ దృష్ట్యాభక్తులకుశని, ఆది, సోమ రోజుల్లో స్వామివారి అలంకరణ దర్శనం మాత్రమే కల్పిస్తున్నారు.ఉదయం నుంచే భక్తులు ఆలయ ఉత్తర మాఢ వీధి ప్రాంగణం వద్ద,దేవాలయం ఎదురుగా ఉన్న గంగాధర మండపం వద్ద విశేష పూజలు నిర్వహించుకుని దీపారాధనలను జరిపారు. సాయంత్రం ఆలయ ధ్వజస్తంభం వద్ద శాస్త్రోక్తంగా ఆకాశ దీపం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ ఆకాశదీప ప్రజ్వలనకుముందుగా అర్చకులు సంకల్పాన్ని పఠించారు. అనంతరం గణపతి పూజ నిర్వహించి, దీప ప్రజ్వలన,దీపారాధనలను జరిపారు.

**దర్శనం ఏర్పాట్లు :** వేకువజామున 3గంటలకు ఆలయద్వారాలు తెరచి,ప్రాతకాల పూజల అనంతరం వేకువజామున 4.30గంటల నుంచి సాయంకాలం 4గంటల వరకు దర్శనాలు కల్పించబడుతున్నాయి. అదేవిధంగా తిరిగి సాయంత్రం 5.30గంటల నుంచి రాత్రి11గంటలవరకు దర్శనాలు కొనసాగాయి. రెండు విడతలుగా ఆర్జిత చండీ హోమము, రుద్రహోమం జరిపించబడుతాయి.భక్తులందరికీ సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు వీలుగా కార్తీకమాసంలో శ్రీస్వామివారిగర్భాలయ ఆర్జిత అభిషేకాలు, సామూహిక ఆర్జిత అభిషేకాలు నిలుపుదల చేసి అందరికీ శ్రీస్వామి అమ్మవార్ల దర్శన భాగ్యం కలిగేలా మిగతా 2లో

### నేతల మధ్య నలుగుతున్న
## ఉపాధి కూలీలు..

- ఉపాధి పనులు కల్పించమని కోరిన పట్టించుకోని ప్రజా ప్రతినిధులు, అధికారులు..
- సంవత్సర కాలం పాటు ఉపాధి కై ఎదురు చూపులు
- గత్యంతరం లేకనే వలసబాట పట్టిన వ్యవసాయ కూలీలు..

2లో


వ్యవసాయ కూలీలు వలస వెళ్లుతున్న ఫోటో (ఫైల్)

## సేవలు లేని సచివాలయాలు

- ఇబ్బందులు పడుతున్న రైతులు
- పర్యవేక్షణ లేని అధికారులు

2లో


సచివాలయంలో ఖాళీగా ఉన్న కుర్చీ

# డిఐల మధ్య అలవెన్స్ చిచ్చు

- ఆర్డీఓ-ఏడి దృష్టికి తీసుకెళ్లిన సీనియర్ డిఐ
- నంద్యాల పోస్టింగ్.. ఆళ్లగడ్డ సబ్ డివిజన్ డ్యూటీనా..!


డిఐ వెంకట చెన్నయ్య


డిఐ రవీంద్రపాల్

**నంద్యాల, మేజర్న్యూస్ బ్యూరో :** ప్రభుత్వం పరిపాలన సౌలభ్యంలో భాగంగా ల్యాండ్స్ అండ్ సర్వే శాఖలో సర్వేయర్లకు పదోన్నతి కల్పించిన సమయంలో డిఐలుగా ఆర్డీవో కార్యాలయాల్లో ఇద్దరు చొప్పున నియమించింది. సర్వేయర్ల పై డిప్యూటి ఇన్స్పెక్టర్లు పర్యవేక్షణ బాధ్యతలను నిర్వహించాల్సి ఉంటుంది. నంద్యాల ఆర్డీవో కార్యాలయంలో జిల్లాల విభజనకు ముందు ఒకరు ..విభజన తర్వాత మరొకరు డిఐ అదనంగా విధుల్లో చేరారు. ఇద్దరు డిఐల మధ్య వాహన అలవెన్స్ల పంపకాల్లో చిచ్చు రాజుకుంది. డిఐగా విధులు నిర్వహిస్తున్న తనకు వాహన అలవెన్స్లో మిగతా 2లో

సూర్య

సోమవారం 04 డిసెంబర్ 2023

# ఆర్యవైశ్యులంటే కులం కాదు.. ఒక కుటుంబం



(మొదటిపేజి తరువాయి..)

ఉందన్నారు. మనమంతా కలిసి ఉంటే ఎలాంటి కష్టాలు వచ్చినా పరిష్కరించుకోవచ్చన్నారు. రాబోయే రోజుల్లో ఆర్యవైశ్యుల నాయకత్వాన్ని బలపర్చుకోవడం చాలా ముఖ్యమన్నారు. అప్పుడే అభివృద్ధితో పాటు తగిన గౌరవం ఉంటుందన్నారు. మన కుటుంబంలో ఏమైనా ఇబ్బందులుంటే సర్దుకుపోవాలన్నారు.అనంతరం టి.డి.పి ఇంచార్జి టి.జి భరత్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఐక్యత చాటాలని పిలుపునిచ్చారు. ఎంతో పవిత్రమైన గోశాలలో కార్తీక వన భోజన కార్యక్రమం జరగడం గొప్ప విషయమన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లల్ని గోసేవ చేసేలా ప్రోత్సహించాలని కోరారు. 850 పైన గోవులు ఉండే ఈ గోశాల రాష్ట్రంలోనే పేరొందిందన్నారు. ఇక ఇలాంటి గొప్ప వేదికలో మీ అందరి దీవెనలు తాను కోరుకుంటున్నట్లు భరత్ ఆర్యవైశ్యులను ఉద్దేశించి మాట్లాడారు. ఆర్యవైశ్యులకంటూ ఒక గుర్తింపు కావాలంటే మనఐక్యత చూపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అప్పుడే ఏ ప్రభుత్వమైనా, ఏ రాజకీయ పార్టీ అయినా మనకు తగిన గౌరవం ఇస్తుందని తెలిపారు. రానున్న ఎన్నికలను టార్గెట్ చేసి ఆర్యవైశ్యుల్లో దాదాపు 20 శాతం ఓట్లు తొలగించినట్లు చెప్పారు. ఇక వచ్చే ఎన్నికల్లో ఆర్యవైశ్యులందరూ ఆలోచించి మంచి చేసే వ్యక్తిని ఎన్నుకోవాలని సూచించారు. ప్రజలకు మంచి చేసేది ఎవరో తెలుసుకోవాలన్నారు. ఓటు వేసే ఒక్క రోజు కష్టపడితే..ఐదేళ్లుసంతోషంగాతాను చూసుకుంటాననిచెప్పారు. ఇండస్ట్రీస్ తీసుకొచ్చే కెపాసిటీ తనకు ఉందని.. ఇక్కడకు కంపెనీలు వస్తే యువతకుఉద్యోగ అవకాశాలు పుష్కలంగా వస్తాయని వివరించారు. తాను గెలిస్తే ఒక వ్యక్తికి లాభం రాదని.. మొత్తం కర్నూలు బాగుపడుతుందన్నారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు :** ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు నిర్వహించినసాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. లలితా పీఠం సుబ్బుస్వామి ఆధ్వర్యంలో శివపార్వతులకు సప్త హారతుల కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం లక్కిడిప్ నిర్వహించి అందులో గెలిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘాల పెద్దలు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, సోమిశెట్టి నవీన్, జూటూరు గోపాలకృష్ణయ్య, ఇల్లూరు లక్ష్మయ్య, తల్లం సుబ్బ విజయకుమార్, టీ జీ శివరాజ్, శేషగిరిశెట్టి, నాగేళ్ల రాజగోపాల్, జవహర్ బాబు, ఇల్లూరు రాజ్యలక్ష్మి, జ్ఞానేశ్వరమ్మ, జవహర్ బాబు, విఠల్ శెట్టి, ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీశైలం డ్యాంకు నిలిచిపోయిన వరద నీరు

(మొదటిపేజి తరువాయి..)

3,780 క్యూసెక్కుల నీరు విడుదలైంది.సాయంత్రం ఏడు గంటల సమయానికి డ్యాం నీటి మట్టం 838.30అడుగులుగా నీటినిల్వ సామర్థ్యం 59.3974 టీఎంసీలుగా నమోదయింది.

# డిఐల మధ్య అలవెన్స్ చిచ్చు

(మొదటిపేజి తరువాయి..)

రావాల్సిన అలవెన్స్‌ను మొదటి డిఐ ఇవ్వడం లేదని సీనియర్ డిఐ ఆర్డీవో మరియు ఏడిల దృష్టికి తీసుకొని వెళ్ళారు. ల్యాండ్స్ అండ్ సర్వే శాఖ కమిషనర్ డిఐ వెంకట చెన్నయ్యను నంద్యాల ఆర్డీవో కార్యాలయం డిఐగా పోస్టింగ్ ఇస్తే సీనియర్ డిఐని నంద్యాలను కాదని ఆళ్ళగడ్డ సబ్ డివిజన్ బాధ్యతలను అప్పగించిన విషయం మరోసారి తెరపైకి వచ్చింది. ఇద్దరు డిఐల మధ్య ప్రభుత్వం కల్పించిన వాహన సౌకర్యం అలవెన్స్ పంపకాల్లో తనకు అన్యాయం జరుగుతుందని ఉన్నతాధికారులకు వెంకట చెన్నయ్య రాత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. ఇద్దరు డిఐల మధ్య రాజుకున్న అలవెన్స్ చిచ్చుపై మేజర్‌న్యూస్ అందిస్తున్న కథనం ఇది. నంద్యాల ఆర్డీవో కార్యాలయంలో డిఐలుగా రవీంద్రపాల్, వెంకట చెన్నయ్యలు విధులు నిర్వహిస్తున్నారు. నంద్యాల సబ్ డివిజన్ బాధ్యతలను డిఐ రవీంద్రపాల్, ఆళ్ళగడ్డ సబ్ డివిజన్ బాధ్యతలను సీనియర్ డిఐ వెంకట చెన్నయ్య నిర్వహిస్తున్నారు. కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత పరిపాలన సౌలభ్యంలో భాగంగా వెంకట చెన్నయ్యను అనంతపురం డిఐ కార్యాలయం నుంచి నంద్యాల ఆర్డీవో కార్యాలయం డిఐగా పోస్టింగ్ ఇచ్చారు. అప్పటికే డిఐగా రవీంద్రపాల్ ఆర్డీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. ఇద్దరు డిఐలు ఉండటంతో ఉన్నతాధికారులు రవీంద్రపాల్‌కు నంద్యాల సబ్ డివిజన్‌లోని 7 మండలాలు, వెంకట చెన్నయ్యకు ఆళ్ళగడ్డ సబ్ డివిజన్‌లోని ఆరు మండలాల బాధ్యతలను అప్పగించారు. ఆర్డీవో కార్యాలయంలో విధులు నిర్వహించే డిఐకి రీ సర్వేలో వాహన అలవెన్స్ సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించింది. ఇద్దరు డిఐలు విధులు నిర్వహిస్తున్నప్పుడు వాహన సౌకర్యం అలవెన్స్‌ను ఇద్దరు పంచుకోవాల్సి ఉంటుంది. ప్రభుత్వం వాహన అలవెన్స్ క్రింద ప్రతి నెల రూ. 35 వేల చొప్పున అందిస్తున్నట్లు తెలుస్తోంది. వాహన అలవెన్స్ పొందుతున్న డిఐ రవీంద్రపాల్ వాహన అలవెన్స్‌లో తనకు రావాల్సిన భాగాన్ని ఇవ్వాలని కోరిన ఆయన అందుకు అంగీకరించకపోవడంతో వెంకట చెన్నయ్య ఆర్డీవోకు రాత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. డిఐలను పర్యవేక్షించే అసిస్టెంట్ డైరెక్టర్‌కు వెంకట చెన్నయ్య ఫిర్యాదును ఆర్డీవో పంపించినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. వాహన అలవెన్స్ అటుంచితే ఇద్దరు డిఐల మధ్య విధుల నిర్వహణ అంశంలో విభేదాలు ఉన్నట్లు తెలుస్తోంది. సీనియర్ డిఐ అయిన తనను ఆళ్ళగడ్డ సబ్ డివిజన్ బాధ్యతలు అప్పగించడంపై ఆయన తన ఫిర్యాదులో పొందు పరచినట్లు తెలుస్తోంది. మొత్తం మీద ఆర్డీవో కార్యాలయంలో అధికారులుగా విధులు నిర్వహిస్తున్న డిఐల మధ్య చిచ్చు ఉన్నతాధికారులకు బొప్పి కట్టిస్తుంది. నంద్యాలలో విధులు నిర్వహించే డిఐకి వాహన అలవెన్స్ పొందుతుంటే ఆళ్ళగడ్డలో విధులు నిర్వహిస్తున్న డిఐకి వాహన అలవెన్స్‌లో భాగం ఇవ్వకపోవడం కొసమెరుపు..

# శ్రీగిరి..భక్తజనఝురి

(మొదటిపేజి తరువాయి..)





ఈవో పెద్దిరాజు ప్రత్యేక చర్యలు చేపట్టారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయా సదుపాయాలను కల్పించేందుకై దేవస్థానం శాఖాధిపతులకు, పర్యవేక్షకులకు, ఇతర సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించగాకార్యాలయం సిబ్బంది అంతా కూడా ప్రత్యేక విధులను నిర్వర్తిస్తున్నారు.

**క్యూలైన్లలో అల్పాహారం :** కార్తీకమాసమంతా క్యూకాంప్లెక్స్‌లో వేచివుండే భక్తులకు నిరంతరం అల్పాహారం, బిస్కెట్లు, మంచినీరు అందజేయబడుతున్నాయి. అదే విధంగా ఈ ఉదయం వేళలలో వేడిపాలు కూడా అందజేశారు. అలాగే భక్తులకు అన్నదాన భవనములో ఉదయం 10.30 నుండి అన్నప్రసాదాల వితరణ చేయబడుతున్నాయి.సాయంత్రం 6.30గంటల నుంచి భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.కార్తీకమాసంలో వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అవసరమైన సంఖ్యలో లడ్డు ప్రసాదాలను అందుబాటులో ఉంచారు.



**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు :** కార్తీకమాసోత్సవాల సందర్భంగా క్షేత్రంలో పలు ధార్మిక,సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.శ్రీశైల దేవస్థానం,జాతీయ సాంస్కృతిక పరిశోధన మరియు శిక్షణా కేంద్రం,దక్షిణప్రాంతీయ కేంద్రం,బెంగళూరు వారి సంయుక్త నిర్వహణలో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు భాగంగా ఆదివారం సాయంత్రం ప్రఖ్యాత నాట్య కళాకారిణి,కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వ అవార్డు గ్రహీత,తెలుగు విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ ఆచార్య డా.విజయ్ పాల్ వారి బృందం, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన,మానస నృత్యకళా కేంద్రం, ధర్మవరం సంప్రదాయ నృత్య కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది.

**నేడు లక్ష దీపోత్సవం, పుష్కరిణికి దశవిధ హారతులు :** కార్తీక మాసం మూడో సోమవారం పురస్కరించుకొని సాయంత్రం ఆలయ పుష్కరిణి వద్ద లక్ష దీపోత్సవం,పుష్కరిణి హారతి నిర్వహించనుంది. స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులకు విశేషంగా పూజాధికాలు జరిపి అనంతరం పుష్కరిణికి దశవిధ హారతులు సమర్పించనున్నారు.లక్ష దీపోత్సవం కార్యక్రమం సందర్భంగా పుష్కరిణి ప్రాంగణమంతా దీపాలను ఏర్పాటు చేయనున్నారు.

# నేతల మధ్య నలుగుతున్న ఉపాధి కూలీలు..

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని చిన్నకడుబూరు గ్రామంలో అధికార పార్టీలోని ఇద్దరు ప్రజా ప్రతినిధుల మధ్య ఉన్న తీవ్ర రాజకీయ విభేదాల కారణంగానే తమ గ్రామంలో సంవత్సరం కాలం పైగా ఉపాధి పనులను అటు అధికారులు ఇటు ప్రజా ప్రతినిధుల కాని ఉపాది పనులు కల్పించడం లో పూర్తి గా విఫలమయ్యారని గ్రామస్తులు ఉపాధి కూలీలు ఆరోపిస్తున్నారు. గత ఐదు సంవత్సరాల క్రితం తమ గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద పనులు సజావుగా జరిగేవని ఉపాధి పనులు కోసం వందలాది మంది కూలీలు పనులకు వెళ్లే వారమని ఉపాధి కూలీలు తెలిపారు. అయితే అధికార పార్టీలోని రెండు వర్గాల మధ్య రాజకీయ విభేదాలు ఏర్పడ్డడంతో ఒకవర్గం వారు గతంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేసిన మహిళనే కొనసాగించాలని పట్టు పట్టగా మరోక వర్గం వారు మాత్రం ఆమెను ఎట్టి పరిస్థితుల్లోనూ ఫీల్డ్ అసిస్టెంట్ గా కొనసాగడానికి వీలు లేదని పట్టుబట్టారు. అంతేకాకుండా ఆమెపై అవినీతి ఆరోపణలు చేయడం జిల్లా ఉన్నతాధికారు లకు ఫిర్యాదులు చేయడంతో వేంటనే జిల్లా అధికారులు స్పందించి ఆమెను ఫీల్డ్ అసిస్టెంట్ పదవి నుంచి తొలగించడం జరిగిందని కూలీలు తెలిపారు. దీంతో ఆనాటి నుంచి నేటి వరకు గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులు పూర్తిగా నిలిచిపోయా యని, దీంతో గ్రామంలో కూలీలకుఎక్కడ ఉపాధి పనులు దొరకపోవడంతో పలువురు ఉపాధి కూలీలు మూట ముళ్ళసర్థుకొని తమ తమ పిల్లలను వెంట బెట్టుకొని బ్రతుకు తెరువు కోసం తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాల్లో పత్తి, మిరప. వంటి పంటలను కోత కోయాడానికి వెళ్లడం జరిగిందని మరి కొందరు పనులు కొసం కర్నాటక, బొంబాయి, తమిళనాడు వంటి పట్టణాలకు వలస బాట పట్టారని తెలిపారు. మరికొందరు పత్తి తీయడానికి ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళడం జరిగిందని వారు తెలిపారు .ఇప్పటికైనా జిల్లాకలెక్టర్, జిల్లా అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టరు (ఎన్ ఆర్ఇజీఎస్) జోక్యం చేసుకొని చిన్నకడుబూరు గ్రామంలో ఉపాధి కూలీలకు ఉపాధి హామీ పథకం కింద ఉపాధి పనులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు వ్యవసాయ కూలీలు ఉన్నతాధికారులను కొరుతున్నారు.

# సేవలు లేని సచివాలయాలు..

**దేవనకొండ ,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం గ్రామ గ్రామాన ప్రజలకు సేవలు అందించాలనే సంకల్పంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సచివాలయాలు రోజు రోజుకు నవ్వుల పాలవుతున్నాయి.మండలంలో సమయ పాలన,సేవలు అందించని చాలా సచివాలయాల గురించి ఇప్పటికే పలు సార్లు పలు పత్రికలలో రావడం జరిగింది.అయినా సంభంధిత అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా ఆయా సచివాలయాల సిబ్బంది తీరు మాత్రం మారడం లేదు.ఇందులో బాగంగానే మండల ఫరిదిలోని కప్పట్రాళ్ల గ్రామంలోని సచివాయంలో గత కొన్ని రోజులుగా రైతులకు సంబధించిన అడంగల్,పత్రాలను ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది.బ్యాంకు నందు రైతు అప్పులకు సంబంధించిన అడంగల్ తాజా వివరాలను తీసుకొనేందుకు సచివాలయంకు వెళితే అక్కడ సిబ్బంది మా దగ్గర లేవని చెప్పడంతో కోడుమూరు,దేవనకొండ ఇతర ప్రాంతాలకు వెల్లి తీసుకురావాల్సి వస్తుందని తెలుస్తోంది.ప్రస్తుతం పనులు లేక ఇబ్బందులకు గువుతున్న రైతులకు ఇతర ప్రాంతాలకు వెళ్లి పనులు చేసుకోవాలంటే అదనపు ఖర్చుతో ఇబ్బందులు తప్పవు.కానీ సచివాలయ సిబ్బంది మాత్రం తమకు వేతనాలు అందితే చాలని ఎవరి సమస్యలు మనకెందుకులే అన్న చందంగా వ్యవహరిస్తున్నట్లు చర్చించుకుంటున్నారు.

**సిబ్బంది నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలి : యంఆర్పీయస్ నాయకులు లక్ష్మణ :** కప్పట్రాళ్ల గ్రామంలో విధులు నిర్వహిస్తున్న సచివాలయం సిబ్బందిపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని యంఆర్పీయస్ జిల్లా నాయకులు కప్పట్రాళ్ల లక్ష్మణ అన్నారు.బుదవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మా ప్యాక్షన్ గ్రామం అభివృద్ధి జరగాలనే ధ్యేయంతో నాటి జిల్లా యస్పీ ఆకె రవికృష్ణ చొరవతో అధికారులు గ్రామం నందు గ్రామీణ బ్యాంకు,జిల్లా పరిషత్ పాఠశాల,తానా భవణం నిర్మాణాలు చేపట్టి అభివృద్ధికి కృషి చేశారని ఇలాంటి పరిస్థితిలో గ్రామాలు అభివృద్ధి చెందాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మండి పడ్డారు.మండల అధికారులు సచివాలయాలను కనీస పర్యవేక్షణ చేయకపోవడంతోనే సచివాలయ సిబ్బందిఈవిధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

**రైతులు ఇబ్బందులు పడుతున్నారు : బ్యాంకు మేనేజర్ :** గ్రామ సచివాలయంలో ఒక్క అధికారి లేని సమయంలో రైతులకు సేవలు అందవా అని బ్యాంకు మేనేజర్ ప్రశ్నించారు. గత కొన్ని రోజులుగా రైతులు తమ పంట అప్పు రెన్యువల్ చేసుకునేందుకు వస్తున్నారు.అయితే వారికి పొలంకు సంబంధించిన తాజా వివరాలు సచివాలయం నందు తీసుకురావాలి కానీ సచివాలయ సిబ్బంది మా దగ్గర లేవని చెప్పడంతో రైతులు చాలా ఇబ్బందులకు పడుతున్నారని ఆవేధనను వ్యక్తం చేశారు.ఒక్కరు లేనంత మాత్రాన ప్రభుత్వ సేవలు నిలిచిపోతాయా అని ప్రశ్నించారు.గ్రామ సచివాలయం నందు సేవలు అందక చాలా మంది రైతులతో పాటు ప్రజలు కూడ ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు.




గ్రామ సచివాలయం దృశ్యం

# ఓటరు నమోదు కేంద్రాన్ని తనిఖీ చేసిన తహశీల్దార్

**దొర్నిపాడుమేజర్,న్యూస్:** భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ నెల 2వ తేదీ శనివారం మూడవ తేదీ ఆదివారం ఈ రెండు రోజులపాటు నిర్వహించిన ప్రత్యేక ఓటు నమోదుపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తహశీల్దార్ జయప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఓటు నమోదు కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వార ఎవరికైనా ఓటరు నమోదులో అనుమానాలు ఉన్నా తమ పేర్లు ఓటరు జాబితాలో ఉన్నది లేనిది తెలుసుకోవాలన్నా ఈ కార్యక్రమం ద్వార విచారించుకోవచ్చన్నారు. మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో బిఎల్ఓలు అందుబాటులో ఉంటారని కావునా ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా జాబితాలో ఓటు ఉందో లేదో వంటి ఏమైనా అనుమానాలుంటే బిఎల్ఓలను అడిగి తెలుసుకోవచ్చన్నారు. అలాగే ఎవరైనా మరణించి ఉంటే వారి పేర్లను ఫారం 7 ద్వార తొలగించాలని ఎవరికైనా 18 సంవత్సరాలు పూర్తి అయితే వారు కూడా కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం మండల కేంద్రమైన దొర్నిపాడు ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 34,35,46 పోలింగ్ బూత్‌లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 02.11.2023 శనివారం 56మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నారని అలాగే 03.11.2023 ఆదివారం 18మంది కొత్తగా ఓటు నమోదు చేసుకున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జయప్రసాద్, బిఎల్ఓలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మనస్సు నిండా తెలుగుదేశం పార్టీ పట్ల అభిమానమే

**– మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటి కన్వీనర్ అబ్దుల్ రజాక్**



పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న మైనార్టీ నాయకుడు రజాక్

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్నానని ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలోనే ఉన్నానని మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటి కన్వీనర్ అబ్దుల్ రజాక్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీకి చెందిన వారు తనను వ్యక్తిగతంగా విమర్శించడమే కాకుండా వివిధ రాజకీయ పార్టీలతో తనకు సంబంధాలు ఉన్నాయని అన్నారని తెలిపారు. తాను ఎప్పటికైనా తెలుగుదేశం పార్టీ అభిమానినని పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్నానని అన్నారు. తనపై ఆరోపణలు చేసే ముందు నిజానిజాలు తెలుసుకుంటే మంచిది అన్నారు. మరోసారి ఇలాంటి చర్యలు పునరావృత్తమైతే చూస్తూ ఊరుకోమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు ఖలీలుల్లాఖాన్, సీనియర్ నాయకులు అమీర్ హంజా, మైనార్టీ నాయకులు హిదాయత్, మోమిన్ రసూల్, ఆసార్ వజీర్, టైలర్ సయ్యద్, డా.జాకీర్ హుస్సేన్, డ్రైవర్ మాలిక్, మజీబ్‌ఖాన్, వెంకటేశ్వర్లు, శివన్న, రామసుబ్బయ్య, శ్రీను, గని, ఉస్మాన్, ముర్తుజా, బుడ్డన్న, బాషా, రమణ, ఇంతియాజ్, తదితరులు పాల్గొన్నారు.

# నేలకోసిగిలో ఇంటింటికి కొళాయిలు ఏర్పాటు

**– ప్రతి ఇంటికి మంచినీరు**
**– ఎమ్మెల్యే సహకారంతో కొళాయిలు ఏర్పాటు**



ఇంటింటికి కొళాయిలను ఏర్పాటు చేసిన దృశ్యం

**కోసిగి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నేలకోసిగి గ్రామంలో ఇంటింటికి కొళాయిలు ఏర్పాటుచేయడం జరిగింది. సర్పంచ్ హనుమంతమ్మ, వైకాపా నాయకులు లక్ష్మన్న ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బాలనాగరెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటికి కొళాయి ఏర్పాటుచేసి ప్రతి ఇంటికి మంచినీరును అందించేందుకు సర్వం సిద్ధంచేసినట్లు తెలిపారు. గతంలో వందగల్లు పంచాయితీలో మజారా గ్రామంగా నేలకోసిగి ఉండడం జరిగింది. అయితే వైకాపా ప్రభుత్వం పరిపాలనలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే బాలనాగరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ప్రత్యేక గ్రామపంచాయితీగా ఏర్పాటుచేయడం జరిగింది. కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయితీకి గ్రామ సర్పంచ్‌గా పశువుల హనుమంతమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అయితే వందగల్లు పంచాయితీ పరిధిలో మజారా గ్రామంగా ఉంటూ నేలకోసిగి గ్రామం ఎలాంటి అభివృద్ధికి నోచుకోకుండా ఉన్న గ్రామానికి ప్రత్యేక పంచాయితీగా ఏర్పడడంతో దాదాపుగా 10లక్షల రూపాయలతో ప్రతి ఇంటికి మంచినీటి కొళాయిలను ఏర్పాటుచేశారు. అలాగే 10లక్షల రూపాయలతో సిసిరోడ్లును ఏర్పాటుచేయడం జరిగింది. దాదాపుగా 210 ఇళ్ళకు కొళాయిలను ఏర్పాటుచేయడంతో గ్రామంలో ఎక్కడ చూసినా మంచినీటి కొళాయిలు కనిపిస్తున్నాయి. దీనితో గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా ఎమ్మెల్యే బాలనాగరెడ్డి, ధరణీధర్‌రెడ్డి, మురళీరెడ్డి సహకారంతో సమస్య పరిష్కారం అయినట్లు సర్పంచ్ హనుమంతమ్మ, వైకాపా యువ నాయకులు లక్ష్మన్న అన్నారు. త్వరలో ఎమ్మెల్యే బాలనాగరెడ్డి చేతులు మీదుగా కొళాయిలను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.

# దేశవ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీస్తుంది

**కోడుమూరు, మేజర్‌న్యూస్ :** దేశవ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీస్తుందని కాంగ్రెస్ పార్టీ వీరాభిమానులు తేనేశ్వర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించిందన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని కోట్ల సర్కిల్‌లో బాణసంచ పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా తేనేశ్వర్‌రెడ్డి, సలీం, బయన్‌దొడ్డి వెంకటేశులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు రోజులు దగ్గరపడ్డాయన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి అని కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే మంచి జరుగుతుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ విజయానికి రేవంత్‌రెడ్డి పాదయాత్ర చేయడం, పార్టీని సమిష్టిగా ముందుకు నడపడటంతోనే కాంగ్రెస్ విజయకేతనం ఎగురవేసిందన్నారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్రనాయుడు, తిమ్మారెడ్డి పాల్గొన్నారు.



బాణసంచ కాలుస్తున్న దృశ్యం

# తాగునీటి సరఫరాలో అంతరాయం

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :**
నగరంలోని పలు కాలనీల్లో ఈ నెల 3వతేదీ నుంచి 6వతేదీ వరకు తాగునీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవతేజ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని ఇందిరాగాంధీనగర్ సమీపం లోని రైల్వే ట్రాక్ దగ్గరలోని 250ఎఎం దయా డీఐ పైప్‌లైన్ ఆకస్మాత్తుగా లీకేజీకి గురైందన్నారు. దీంతో నగరంలోని దేవనగర్, పాలకొట్టాలు, ఠాకూర్‌నగర్, బిర్లాగడ్డ, గాయత్రిఎస్టేట్, మద్దూరునగర్, జెఎన్ఆర్ నగర్, విఠల్‌నగర్, రాజీవ్‌నగర్, సవరమ్మ గుడి, ఆర్‌ఎస్ఎం కాంప్లెక్స్ ప్రాంతంలో నాలుగురోజులపాటు నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. కావునా నగర ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.




# నాటు సారా బట్టీల పై అటవీ అధికారుల దాడులు

**-ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మదన్ ఆధ్వర్యంలో సారా బట్టీల ధ్వంసం**



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ శివారు నల్లమల అడవి ప్రాంతంలోని నాటుసారా తయారీ బట్టీలపైశాఖ అధికారులు దాడులు నిర్వహించారు.అటవీశాఖ శ్రీశైలం రేంజర్ నరసింహులు ఆదేశాల మేరకు సెక్షన్ ఆఫీసర్ మదన్ ఆధ్వర్యంలో సిబ్బంది ఎలుగొద్దు సెల,మోకాళ్ళకురవ, కరికాలవాగు అటవీ ప్రాంతాల్లో నాటు స్థావరాల పై ఆదివారం ఉద యం దాడులు చేసి 8 డ్రమ్ములకు పైగా బెల్లం ఊటను ధ్వంసం చేసి ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎఫ్ఎస్ఓ మదన్ తెలిపారు.

# పాత్రికేయుని భార్య మృతి పట్ల ఎమ్మెల్యే తీవ్ర దిగ్భ్రాంతి

**– సంతాపం తెలిపిన మండల వైసీపీ నాయకులు**

**బండిఆత్మకూరు రూరల్, మేజర్‌న్యూస్ :** బండిఆత్మకూరు మండలంలో సీనియర్ పాత్రికేయుడుగా పని చేస్తున్న నాగరాజు భార్య మహేశ్వరీ మృతి పట్ల శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. శనివారం పెద్దదేవళాపురం వద్ద జరిగిన ట్రాక్టర్ రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహేశ్వరిని ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగినప్పటి నుంచి నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు చరవాణి ద్వారా ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసుకుంటు భరోసానిస్తూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇదే క్రమంలో నంద్యాల క్రిటికల్ కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మెరుగైన వైద్య సేవల కోసం కర్నూలు జనరల్ ఆసుపత్రి సూపరింటిండెంట్‌తో ప్రత్యేకంగా మాట్లాడి వైద్య సదుపాయాలను ఏర్పాటు చేశారు. దురదృష్టవశాత్తు గాయపడిన మహిళ చికిత్స పొందుతూ మృతి చెందింది. బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే మండలానికి చెందిన వైసీపీ నాయకులు ఎంపీపీ దేరెడ్డి చిన్నసంజీవరెడ్డి, కన్వీనర్ బొరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ ముడిమెల పుల్లారెడ్డితో పాటు మరికొందరు వైసీపీ నాయకులు బాధిత కుటుంబానికి అండగా ఉంటూ ఆసుపత్రిలో వైద్య సేవల పట్ల ఎప్పటికప్పుడు ఆరాతీస్తూ అండగా నిలిచారు. ఆదివారం జరిగిన అంత్యక్రియల్లో మండల వ్యవసాయ అధికారి స్వాతి, అవుకు ఎస్సై విష్ణునారాయణ, వెటర్నరీ డాక్టర్ అనూష, వైసీపీ నాయకులు దేసు రామిరెడ్డి, చక్రపాణి, ఎంపీటీసీ రామయ్య, ఏ.కోడూరు కుమార్, నాగరాజులు పాల్గొన్నారు.

# సెరికల్చర్ షెడ్డు దగ్ధం- రూ.5లక్షలు ఆర్థిక సహాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

**తుగ్గలి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కొత్తపల్లి గుడిసెలుకు చెందిన వల్లాగి సుధాకర్ అనే రైతుకు చెందిన సెరికల్చర్ షెడ్డు ఆగస్టు 24వతేదీ దగ్ధం కావడంతో రైతుకు సీఎం ఆర్థిక సహాయం కింద ఆదివారం ఎమ్మెల్యే శ్రీదేవమ్మ రూ.5లక్షల చెక్కును రైతుకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు సీఎం వైఎస్‌జగన్ ఇలాంటి ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు తిమ్మారెడ్డి, రంగనాథ్‌రెడ్డి, నాగిరెడ్డి, వెంకట్ పాల్గొన్నారు.

# సజావుగా నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష 2023 జరిగినట్లు జిల్లా విద్యాశాధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించబడిన ఈపరీక్షకు నంద్యాల జిల్లాలో 15 పరీక్ష కేంద్రాలలో 3507 విద్యార్థులకు గాను 3379 విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. 130మంది విద్యార్థులు గైర్హాజరు కావడం జరిగిందని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 15 పరీక్ష కేంద్రాలను సందర్శించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని చెప్పారు.

# మళ్లీ జగన్‌నే సీఎం చేసుకుందాం

**– మండల పార్టీ అధ్యక్షుడు శ్రీరెడ్డి చెన్నారెడ్డి**

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:**

వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకుందామని వైసీపీ మండల అధ్యక్షుడు శ్రీరెడ్డి చెన్నారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని నన్నూరు గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బ్రహ్మయ్య, ఎంపీపీ కోటకొండ తిప్పన్న, జేసీఎస్ మండల కన్వీనర్ లోటరీబాష, ఎంపీటీసీలు పుష్పలత, ఫాతిమాబీ, సింగిల్‌విండో ప్రెసిడెంట్ రఘురాంరెడ్డి, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

సూర్య



# యాదవులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలి– సర్పంచు రవి యాదవ్

**– కార్తీక వనభోజన కార్యక్రమం విజయవంతం– జాలా రామ్మోహన్**





**నందికొట్కూరు/మిడ్తూరు, మేజర్‌న్యూస్ :** నందికొట్కూరు పట్టణంలోని బ్రహ్మంగారి మఠం వద్ద కార్తీక వనభోజన కార్యక్రమంను యాదవులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజినవేముల సర్పంచు రవి యాదవ్, మాజీ సర్పంచు కడియం వెంకటేశ్వర్లు, నంద్యాల డిసిసి అధ్యక్షులు లక్ష్మీనరసింహ యాదవ్, కర్నూలు ప్రభాకర్ యాదవ్, ఆత్మకూరు మార్కెట్ యార్డు చైర్మెన్ బాలస్వామి యాదవ్‌లు హాజరయ్యారు. ఉదయం టిటిడి కళ్యాణ మండపంలో ఉసిరి చెట్టు కింద శివ పార్వతులకు యాదవ సోదరులు అందరూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యాదవ సంఘం నందికొట్కూరు నాయకులు జాలా రామ్మోహన్, శెట్టిమాన్ మధు యాదవ్ ఆధ్వర్యంలో టిటిడి కళ్యాణ మండపం నుంచి పగిద్యాల రోడ్డులో ఉన్న బ్రహ్మంగారి మఠం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. బ్రహ్మంగారి మఠంలో యాదవులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. బిజినవేముల సర్పంచు రవి యాదవ్ మాట్లాడుతూ యాదవులు అన్ని రంగాల్లో అభివృద్ధిలోకి రావాలని, సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా ముందంజలో ఉండి అభివృద్ధి చెందాలని అన్నారు. ఇస్కాన్ టెంపుల్ వక్త ప్రవీణ్ మాట్లాడుతూ మునులు ఉసిరి చెట్టు కింద శ్రీ కృష్ణుడిని ప్రతిష్టించి పూజలు నిర్వహించి కృష్ణ నామస్మరణతో మరియు ఓం నమఃశివాయ షోడోపచారంతో పూజలు నిర్వహించి వనభోజనలు చేస్తారని అన్నారు. కార్తీక మాసంలో ఉసిరి చెట్టు కింద వనభోజనాలు ఆధ్యాత్మికను పెంపొందిస్తాయని అన్నారు. కార్తీక పురాణం ప్రకారం కార్తీక పౌర్ణమి రోజున మునులు అందరూ వనభోజనాలు చేసే వారని అన్నారు. ఈ మాసానికి ప్రత్యేకత ఉందన్నారు. ఆధ్యాత్మిక, సామాజిక భావాలు పెంపొందించడమే కాకుండా ఐక్యతకు దోహదపడతాయని అందుకే వృక్షాల నీడలో సామూహిక భోజనాలు చేస్తారని అన్నారు. కడియం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యాదవులు కొలిచేది శ్రీ కృష్ణుడిని అని ఒకే వృత్తి చేస్తూ ఒకే దేవుడిని పూజిస్తారని అన్నారు. నియోజకవర్గంలో యాదవులు దాదాపు 30 నుంచి 40 వేల మంది ఉన్నారని రాజకీయంగా ఎదగాలని అన్నారు. నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్ మాట్లాడుతూ యాదవులు అంతా విద్య, ఉద్యోగ, రాజకీయ, సాంస్కృతిక రంగాల్లో యాదవ జాతిని ముందు వరుసలో నిలిపేందుకు యాదవ విద్యా వేదికను ఏర్పాటు చేసేంత వరకు యాదవ సంఘాలు ప్రభుత్వం పై ఒత్తిడి చేయాలని అన్నారు. వెనుకబడిన యాదవులకు రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల స్కీమ్ ఏర్పాటు చేసి యాదవ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. యాదవులను అభివృద్ధి చేస్తే అన్ని రంగాల్లో ముందంజలో ఉంటారని అన్నారు. అగ్రకులాల ఆధిపత్యం లేకుండా యాదవులు ముందుండాలని పిలుపునిచ్చారు. యాదవులకు, ఉప కులాలకు ప్రత్యేక రిజర్వేషన్ అవసరముందని అన్నారు. ఈ కార్యక్రమంలో జాలా సురేష్, మేకల రవి యాదవ్, కేతం విజయ యాదవ్, రిటైర్డ్ టీచర్ జాలా కృష్ణుడు, నందికొట్కూరు కృష్ణ యాదవ్, శంకర్ యాదవ్, భాస్కర్ యాదవ్, నరసింహయాదవ్, సంపత్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, రఘురాముడు యాదవ్, మద్దయ్య, టీచర్ వీరన్న యాదవ్, సమాజ్‌వాద్ పార్టీ అధ్యక్షులు పెరుగు శివకృష్ణ యాదవ్, శివకిరణ్ యాదవ్, వివిధ గ్రామాల యాదవులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకుల సంబరాలు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** పది సంవత్సరాల తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఎంతో సంతోషకరంగా ఉందని ఎమ్మిగనూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబిసి చైర్మన్ ఖాసీం వలిలు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు పట్ల పార్టీ శ్రేణులు ఆదివారం సోమప్ప సర్కిల్ వద్ద సంబరాలు జరుపుకొని, బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని, ఆంధ్రప్రదేశ్‌లో కూడా కాంగ్రెస్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ ప్రజలు మార్పు కోరుకున్నారని, అదే విధంగా ఏపీలో కూడా వచ్చే ఎన్నికల్లో మార్పు తథ్యమన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి రేవంత్ రెడ్డి కృషి చేశారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

# ఇరిగెల ఆధ్వర్యంలో జనసేనలో పలువురు చేరిక

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ తాలూకా జనసేన నాయకులు ఇరగల రాం పుల్లారెడ్డి సమక్షంలో రుద్రవరం మండలానికి చెందిన పలువురు ఆదివారం జనసేనలో చేరారు. మండల కేంద్రమైన రుద్రవరం నకు చెంది న మోల్క శ్రీనివాసులు మొల్క నాగేంద్ర ,గండి కోట గురుస్వామి,మేకల శ్రీనివాసులు, నాగరాజు బీగాల ప్రసాద్ తదితరులతో పాటు 100 కుటుంబాల వారు జనసేనలో చేరారు. సందర్భంగా ఎన్నికల రాంపుల్లారెడ్డి మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలు వచ్చి పలువురు జనసేన వైపు ఆక ర్షితులవుతున్నార న్నారు.ఆళ్లగడ్డ తాలూకాలో జనసేన ను మరింత ముందుకు తీసుకెళ్తామని అన్నారు. లింగన్న సర్పంచ్ ఇరిగేలా విశ్వనాథరెడ్డి తాలూకా జనసేన నాయకులు ఉన్నారు.



జనసేనలో చేరుతున్న దృశ్యం

# టిడిపిలో చేరిన 100 మైనార్టీ కుటుంబాలు



మాజి ఎమ్మెల్యే బుడ్డా సమక్షంలో టిడిపిలో చేరుతున్న దృశ్యం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** అరాచక పాలనతో విసుగు చెందామని వైసిపి పార్టీకి చెందిన 100 మైనార్టీ కుటుంబాలు మాజి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఆదివారం పట్టణంలోని కల్లా వీధికి చెందిన కట్టల రఫీక్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా బుడ్డా హాజరై కండువాతో ఎంఎస్‌రహిమాన్,జర్మన్ రహిమాన్, జైలాన్, ముర్తుజా, ఆకుల బషీర్, ధనీష్, జబివుల్లా, జైలాన్, గౌస్, ఖజాలతోపాటు వంద కుటుంబాలను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బుడ్డా మాట్లాడుతూ ముస్లీం మైనార్టీల అభివృద్ధి తెలుగుదేశం పార్టీ పెద్దపీట వేసిందని అన్నారు. షాదితోఫా, రంజాన్ తోఫా అందించడంతో పాటు షాదిఖానలకు నిధులు మంజూరు చేయించిన ఘనత టిడిపిదేనని అన్నారు. టిడిపిలోకి వలసలు ప్రారంభమయ్యాయని, ఇక ఆపడం ఎవ్వరితరం కాదన్నారు. ఒక్కచాన్స్‌తో ప్రజలను మోసం చేసిన వైసిపి రాక్షస పాలనను అంతమొందించేందుకు ప్రజలు సంసిద్దులయ్యారని అన్నారు. వైసిపి చేస్తున్న అరాచకాలను ప్రజలను గమనిస్తున్నారని, ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి అధికార ఉందనే విర్రవీగుతున్న వైసిపి రోజులు దగ్గరపడ్డాయని, రానున్న ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధిచెప్పి తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు వేణు, మైనార్టీ జిల్లా నాయకులు కలిముల్లా, షాబుద్దీన్, మున్నా, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ ఆవిష్కరణకు ఎం.పి పోచాకు ఆహ్వానం



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో జనవరి 7వ తేదీన అనంతపురంలో స్వాతంత్ర్య సమర యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంకు నంద్యాల ఎంపీ పో చా బ్రహ్మానంద రెడ్డిని ఆదివారం ఆంధ్ర ప్రదేశ్ రెడ్డి సంఘం నాయకులుఆహ్వానించారు.ఎంపీపోచా మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నకు హాజరవుతానని రెడ్డి సంఘం ప్రతినిధులకు తెలిపారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గంగులకుంట నరేష్ కుమార్‌రెడ్డి, రాష్ట్ర మహిళ విభాగం ఉపాధ్యక్షురాలు సుహాసిని రెడ్డి, నాయకులు అశోక్ రెడ్డి, శరణ్ రెడ్డి, కేశవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సవాల్ విసిరి తోక ముడిచిన వెల్లంపల్లి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** గతనెల 26వ తేదీన మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ వైసీపీ ప్రభుత్వం ఆర్యవైశ్యులకు ఏమి చేసిందో చెబుతానని సవాల్ విసిరాడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగేంద్ర అన్నారు. ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసిన ఆయన మాట్లాడుతూ వెల్లంపల్లి తెలుగుదేశం పార్టీ ఏమి ఏయలేదని చెప్పడం జరిగిందని ఆయన విసిరిన సవాల్‌ను దూండీ రాకేష్ ఆదివారం విజయవాడ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి ఆలయం వద్దకు రావాలని సవాల్ విసిరారు. అయితే రాకేష్ సవాల్‌ను వెల్లంపల్లి స్వీకరిస్తానని చెప్పడం జరిగింది. కన్యకాపరమేశ్వరీ దేవస్థానం దగ్గరకు ఆధారాలతో వస్తున్న రాకేశ్‌ను వెల్లంపల్లి భయపడి పోలీసులతో అక్రమంగా అరెస్టు చేయడం జరిగిందన్నారు. వెల్లంపల్లి నీవు ఒక మంచి మంత్రిగా చేయలేకపోయావు, ఎమ్మెల్యేగా చేయలేకపోతున్నావు కనీసం ఆర్యవైశ్య కులంలో అయినా మంచిగా ఉండేదానికి ప్రయత్నించాలని హితవు పలికారు. నీ పద్ధతిని మార్చుకోకపోతే ఆర్యవైశ్యులే నీకు తగిన బుద్ధి చెప్పడం జరుగుతుందన్నారు.



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగేంద్ర

# రాబోయే రోజుల్లో టీడీపీదే అధికారం

**– మంత్రాలయంలో తిక్కారెడ్డిదే గెలుపు**

**– టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పట్టాభీరాం**



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి

**మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్ :** రాబోయే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వస్తుందని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పట్టాబీరాం పేర్కొన్నారు. ఆదివారం క్లస్టర్ ఇంచార్జీలు, పార్టీ ముఖ్యనాయకుల సమావేశం టీడీపీ ఇంచార్జీ తిక్కారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బాబు షూరిటీ భవిష్యత్తు కార్యక్రమంలో ఇప్పటి వరకు మంత్రాలయం నియోజకవర్గంలో 38వేల కుటుంబాలను కలిశామన్నారు. కార్యకర్తలు కష్టపడాలని, రానున్న ఎన్నికల కోసం సిద్దంగా ఉండాలన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్యేను ఇంటికి పంపిస్తారని, తిక్కారెడ్డిని ఆదరిస్తారన్నారు. ప్రతి గ్రామంలో అందరిని కలుపుకొని పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, టీడీపీ నాయకులు పన్నాగ వెంకటేష్, బసలదొడ్డి ఈరన్న, జ్ఞానేష్, ఎల్లారెడ్డి, చావిడి వెంకటేష్, భరద్వాజ్, వెంకటపతి రాజు, అడివప్ప గౌడు, వక్రాణి వెంకటేశ్వర్లు, మాధవరం కృష్ణమోహన్‌రెడ్డి, ఆశోక్‌రెడ్డి, అబ్దుల్, పవన్, నరసింహులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పనులు పరిశీలన

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని 16వ వార్డు దోబీ ఘాట్ వద్ద దాదాపు 50 లక్షల వ్యయంతో జరుగుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులను అధికారులు వెంకటేశ్వర్లు, శరత్ చంద్ర, స్థానిక కౌన్సిలర్ వహిద్ లు పరిశీలించారు. పనులు నాణ్యతగా, వేగవంతంగా చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న దృశ్యం

# గల్లీ నుంచి ఢిల్లీ వరకు బీజేపీనే

**– బీజేపీ జిల్లా అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ**

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** గల్లీ నుంచి ఢిల్లీ వరకు బీజేపీ హవా కొనసాగుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ అన్నారు. ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. బీజేపీ చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు పార్టీకి పట్టం కడుతున్నారన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఆంధ్రప్రదేశ్‌లో కూడా బీజేపీ ఖచ్చితంగా పుంజుకుంటుందని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.



కునిగిరి నీలకంఠ

## టిడిపి పాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు


ష్యూరిటి బాండ్లను అందజేస్తున్న దృశ్యం

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో వైకాపా రాక్షస పాలనకు విసిగి పోయిన రాష్ట్ర ప్రజలు టిడిపి పాలన కోసం ఎదురు చూస్తున్నారని టిడిపి నాయకులు మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, ఈదులప్రతాప్‌రెడ్డి తెలిపారు. మండలంలోనిమల్లెవేముల గ్రామంలో ఆదివారం బాబుషూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఇంటింటికి తిరిగి బాబుషూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో శాస్త్రి,శేఖర్ రెడ్డి,ప్రమోద్,గోపాల్,రమేష్,పుల్లయ్య,కన్నా,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో దొరల పాలన ముగిసింది

**– జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కె.బాబురావు**

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో దొరల పాలన ముగిసిందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కె.బాబురావు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేయడంతో ఆదివారం కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ కేసీఆర్‌ను తెలంగాణ ప్రజలు ఎప్పటికీ నమ్మరన్నారు. తెలంగాణ ఇచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, అనుబంధ సంఘాల నాయకులు దామోదరం రాధాక్రిష్ణ, బతుకన్న, పోతుల శేఖర్, షేక్‌ఖాజాహుస్సేన్, ప్రమీల, సుజాత, రియాజ్‌ఎజార్, లాజరస్, బజారన్న, సాంబశివుడు, కొత్తపేట మున్నా, షేక్‌మాలిక్, దేవకుమార్, అబ్దుల్‌హై, జేమ్స్, ఆశీర్వాదం, మహేష్, ప్రతాప్, రాముడు, లలితమ్మ, పుష్పలత, హైమావతి పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి


ఓటరు నమోదు దరఖాస్తును స్వీకరిస్తున్న తహసీల్దార్

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ఓటు హక్కు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు కల్పించే విధంగా బీఎల్‌వోలు తమ విధులను బాధ్యతగా నిర్వహించాలని తహసీల్దార్ శివప్రసాద్‌రెడ్డి అన్నారు. ఓటరు నమోదు స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా మండల పరిధిలోని పలు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫారం 6, 7, 8 దరఖాస్తులను భర్తీ చేసే విషయంలో అశ్రద్ధ వహించకుండా ఖచ్చితమైన సమాచారాన్ని పొందుపరచాలన్నారు. శని, ఆదివారాల్లో నిర్వహించిన ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమానికి ఫారం-6 541, ఫారం-7 189, ఫారం-8కు 253 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. మొత్తం 1,277దరఖాస్తులు వచ్చాయన్నారు.

## అభివృద్ధిపై ప్రచార ఆర్భాటలేనా ఎమ్మెల్యే గారూ


కల్వర్టును పరిశీలిస్తున్న ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని 6వ వార్డులో డివైఆర్ ఫంక్షన్ హాల్ ముందు కాలువలు వేసి పక్కనే ఉన్న కాలనికి కల్వర్టు వేయడం మరిచారని తెలుగు దేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అన్నారు. దాంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వార్డు పర్యటనకు వెళ్లిన ఆయన మాట్లాడుతూ అభివృద్ధిపై ప్రచార ఆర్భాటలేనా ఎమ్మెల్యే గారు ప్రజా సమస్యలు పట్టవా అన్ని ప్రశ్నించారు. ఈవిషయాన్ని మున్సిపల్ డీఈకి ఫోన్‌చేసి కల్వర్టు వేసి సమస్య పరిష్కారం చూపాలని కోరడంతో వెంటనే స్పందించి కల్వర్టు నిర్మించడంతో వార్డు ప్రజలు ఫిరోజ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇరిగేషన్ అధికారుల అసమర్ధతతోనే నీటి విడుదల


మాట్లాడుతున్న వ్యవసాయ సంఘం నాయకులు

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** మండలంలోని శింగరాజుపల్లి గంగిరేగివాగు చెరువులో డెడ్ స్టోరేజ్‌గా ఉన్న నీటిని అక్రమంగా ఆయిల్ ఇంజన్లతో వాడుతున్నారని ఇదంతా ఇరిగేషన్ అధికారుల అసమర్ధతనా లేక వారికి అమ్ముడుపోయారా అని ఏపీ రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు స్వాములు, సంజీవరాయుడు, మహబూబ్‌బాషాలు ప్రశ్నించారు. ఆదివారం ఒక పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ చెరువు నిర్మించి 15 సంవత్సరాలు పూర్తి అయినా ఇరిగేషన్ అధికారులు ఆ చెరువును తమ ఆధీనంలోకి తీసుకోలేదు. చెరువు నిర్వహణ బాధ్యతలు చేపట్టలేదు. దీని వల్ల ప్రతి సంవత్సరం ఇష్టానుసారంగా నీటి మునక పొలాలకు, సుదూర పొలాలకు ఆయిల్ ఇంజన్ల ద్వారా నీటిని అక్రమంగా తరలిస్తున్నట్లు తెలిపారు. దీని వల్ల చెరువు కింద ఉన్న రైతాంగం తీవ్ర నష్టపోతున్నట్లు తెలిపారు. రెవెన్యూ అధికారులు ఆయిల్ ఇంజన్ల ద్వారా నీటిని వాడుకోరాదని గ్రామంలో దండోరా వేయించినప్పటికీ కొందరు అక్రమంగా నీటిని వాడుకుంటున్నట్లు తెలిపారు. ఇంత జరుగుతున్నా రెవెన్యూ అధికారులు ఎందుకు స్పందించడం లేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి నీటిని వాడుకోకుండా చర్యలు చేపట్టాలని వారు కోరారు.

## తుమ్మలపెంటలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ


టీడీపీ పథకాలను ప్రజలకు వివరిస్తున్న బీసీ జనార్ధన్ రెడ్డి

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** కొలిమిగుండ్ల మండలం తుమ్మలపెంట గ్రామంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం కరెంటు బిల్లులను 9సార్లు పెంచి ప్రజల సొమ్ము దోచుకుంటున్న అసమర్ధ ప్రభుత్వం గడిచిన నాలుగున్నర ఏళ్లలో కరెంటు బిల్లులు మూడు రెట్లు పైగా పెరిగి సామాన్యుల నడ్డి విరుస్తుందని ఆరోపించారు. ఎస్.సి, ఎస్.టిలకు 200 యూనిట్లు దాటితో కరెంటు బిల్లులు కట్టాలని బెదిరింపులకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక నిరుద్యోగుల పరిస్థితి దారుణంగా తయారైందని ఉద్యోగాలు లేక యువత చెడుదోవ పడుతున్నారని ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని యువతను నట్టేట ముంచిన ఘనత జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. యువగళం పథకం ద్వార ఆంధ్రప్రదేశ్‌లోని 20 లక్షల నిరుద్యోగులకు ఉపాధి మరియు ప్రతి నిరుద్యోగికి యువగళం నిధి కింద నెలకు రూ. 3000/- తెలుగుదేశం అధికారంలోకి రాగానే ఇస్తుందని పేర్కొన్నారు. అలాగే చంద్రబాబు ప్రకటించిన 6 పథకాలను ఇంటింటికి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా తుమ్మలపెంట గ్రామ పంచాయితీలో 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రూ. 177 లక్షలతో అభివృద్ధి చేసినట్లు వివరించారు. ఇంకా 87 లక్షల రైతు రుణమాఫి, 13లక్షల పొదుపు రుణమాఫీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమర్నాథ రెడ్డి, పరమేశ్వర రెడ్డి, బాయికాడి హుసేన్ రెడ్డి, సుధాకర్, లక్ష్మి నారాయణ రెడ్డి, స్థానిక టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, నందిపాడు ప్రజలు బీసీ అభిమానులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధుల చెక్కులు పంపిణీ

**పత్తికొండ టౌన్, మేజర్‌న్యూస్ :** సీఎం సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే శ్రీదేవి పంపిణీ చేశారు. ఆదివారం ఎమ్మెల్యే స్వగృహంలో కృష్ణగిరి, తుగ్గలి, పత్తికొండ, మద్దికెర మండలాల్లో మంజూరైన చెక్కులను బాధితులకు రూ.11లక్షల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చే శారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆరోగ్య శ్రీ కింద లేనట్టువంటి చికిత్స కూడ అన్నిటికి కూడ సిఎంఆర్ఎఫ్ కింద దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. సీఎం సహాయ నిధి పేద ప్రజలకు ఒక వరమన్నారు. చెక్కులను మంజూరు చేయడం పట్ల బాధితులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలకన్వీనర్ కారం నాగరాజు, కోతిరాల సర్పంచు ఆంజనేయులు, హోసూరు మాజీ సర్పంచు చంద్రశేఖర్, వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


బాధితులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

## అరాచక పాలనను సాగనంపుదాం - మాజీ మంత్రి

**– కొండాపురంలో భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం**


టీడీపీ చేసిన అభివృద్ధిపై వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేస్తున్న మాజీ మంత్రి భూమా అఖిలప్రియ

**దొర్నిపాడుమేజర్,న్యూస్:** ఒక్క ఛాన్స్‌తో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో రాక్షస పాలన సాగిస్తుందని అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ అరాచక పాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో సాగనంపాలని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో బాబు భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని గ్రామ నాయకులు, ప్రజలు, కార్యకర్తలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా భూమా అఖిలప్రియ మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు వివరించామని అభివృద్ధి అంటూ జరిగిందంటే ఒక టీడీపీ ప్రభుత్వం హయాంలోనే అని ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా పొదుపు మహిళలకు చేయూతనందించి ఆర్థిక బలోపేతం చేసిన ఘనత చంద్రబాబుదేనని ఆమె అన్నారు. ఒక్క ఛాన్స్‌తో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ప్రజలను మోసం చేసి అన్యాయం చేసిందని ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరిచి ముప్పుతిప్పలు పెడుతున్నారని ఆమె అన్నారు. అరాచక పాలనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రాక్షస పాలన సాగిస్తున్న వైసీపీకి బుద్ధి చెప్పాలని ఆమె అన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీకి తగిన గుణపాఠం చెప్పి టీడీపీని అధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు.గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు , పాల్గొన్నారు.

## ముగిసిన రాయలసీమ యూనివర్సిటీ క్రీడా పోటీలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** రాయలసీమ యూనివర్సిటీ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహించిన పోటీలువవారంతో ముగిశాయని యూనివర్సిటీ స్పోర్ట్స్ డైరెక్టర్ శివకిషోర్ తెలిపారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ప్రాంగణంలో గెలుపొందిన క్రీడాకారులకు యూనివర్సిటీ రెక్టర్ ఆచార్య సివి.కృష్ణారెడ్డి, రిజిస్టర్ సుందరానందపుచ్చలు ముఖ్య అతిధిలుగా హాజరై ప్రశంసపత్రాలతోపాటు వ్యక్తిగత బహుమతులను అందజేశారు.

**విజేతల వివరాలు :** సెపక్‌తక్రా విభాగంలో ఆదోని ఆర్ట్స్ కళాశాల జట్టు విజేతగా నిలువగా, రెండవ స్థానంలో సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాల జట్టు నిలిచింది. మూడవ స్థానంలో ఉస్మానియా కళాశాల జట్టు నిలిచింది. హ్యాండ్‌బాల్ విభాగంలో ఉస్మానియా కళాశాల జట్టు మొదటి స్థానంలో, రెండవ స్థానంలో సెయింట్ జోసెఫ్ కళాశాల జట్టు, మూడవ స్థానంలో రాయలసీమ యూనివర్సిటీ జట్టు నిలిచింది. ఫుట్‌బాల విభాగంలో ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జట్టు మొదటి స్థానంలో, రెండవ స్థానంలో సెయింట్ జోసెఫ్ కళాశాల జట్టు, మూడవ స్థానంలో రాయలసీమ యూనివర్సిటీ కళాశాల జట్టు నిలిచింది.


జట్లకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

## అయ్యప్పకు ప్రత్యేక పూజలు

**– భక్తులకు అన్నదానం**

**తుగ్గలి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ రంగమ్మ, టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్రకార్యదర్శి వెంకటపతిలు ఆదివారం అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప పూజ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అయ్యప్పమాల ధరించి వారంతా హాజరయ్యారు. అయ్యప్ప భక్తులతోపాటు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు కూడా హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, టీడీపీ నాయకులు తిరుపాల్‌నాయుడు, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



# వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో వనభోజనం..

**– ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు– భారీగా తరలివచ్చిన వాల్మీకులు**



వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ :** వాల్మీకి వనభోజన సమితి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఘనంగా కార్తీకమాస వనభోజన సమ్మేళనాన్ని నిర్వహించారు. ప్రైవేట్ పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భవాని ప్రసాద్, ఆళ్లగడ్డ డీఎస్పీ వెంకటరామయ్య, ఎమ్మిగనూరు ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ కార్తీక్, డాక్టర్ రేఖాలు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం వాల్మీకి సంఘం నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించిన తరువాత వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. ప్రైవేట్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సభవేధికపై వాల్మీకి విద్యార్థినీ, విద్యార్థులు చేసిననృత్యాలు,వివిధసాంస్క ృతికకార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ముఖ్యమైన వక్తలు మాట్లాడుతూ వాల్మీకి బాంధవులంతా ఒక్కతాటిపైకి వచ్చి అహల్లాదైమైన వాతావరణంలో వనభోజనాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఇదే ఐక్యతను వాల్మీకిలు కొనసాగించి హక్కుల సాధన కోసం పాటుపడాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించి మంచిగా స్థిరపడేలా చేయాలని సూచించారు. కార్యక్రమంలో అతిధులు డాక్టర్ గిడ్డయ్య, డాక్టర్ జయరామ్, డాక్టర్ విజయ్‌కుమార్, జ్ఞానేశ్వరమ్మ, నాయకులు డాక్టర్ నగేష్, సుకుమార్, కుబేర స్వామి, కోసిగి ముత్తారెడ్డి, స్థానిక నాయకులు వీజీఆర్.కొండయ్య, టీచర్ రాఘవ, ఏఈ మల్లయ్య, జగ్గాపురం ఈరన్న, మునిస్వామి, మధుబాబు, తిమ్మారెడ్డి, హరినాథ్, సాక్షి నాగరాజు, సీనియర్ రిపోర్టర్ శ్రీనివాసులు నాయుడు, యాపిలయ్య, నరసింహులు, యల్లమ్మ బీడు లక్ష్మన్న, గిడ్డయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరులో వైభవంగా శ్రీశైల మల్లన్న కళ్యాణం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** హిందూ ధర్మప్రచారంలో భాగంగా నెల్లూరులో శ్రీశైల దేవస్థాన ధర్మప్రచార రథం ద్వారా ధర్మ ప్రచారం కార్యక్రమం నిర్వహించారు.అందులో భాగంగా ఆదివారం నెల్లూరు పట్టణంలోని వి.ఆర్.సి. గ్రౌండ్ నందు శ్రీ స్వామిఅమ్మవార్లకు కల్యాణోత్సవాన్ని వైభవంగా జరిపించారు.కల్యాణోత్సవంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ ముందుగా అర్చకస్వాములు కల్యాణోత్సవ సంకల్పాన్ని పఠించి తరువాత కల్యాణోత్సవం నిర్విఘ్నంగా జరగాలని గణపతి పూజ జరిపించి యజ్ఞోపవీత పూజ చేసి స్వామివారికి కంకణధార, యజ్ఞోపవీతధారణ చేశారు.అనంతరం సప్త ఋషుల ప్రార్ధన చేసి కన్యావరణ మంత్రాలను పఠిస్తారు.తరువాత స్వామివారికి వరపూజను జరిపిస్తారు.అనంతరం స్వామిఅమ్మవార్ల ప్రవర పఠనాన్ని చేయడం జరిగింది.తరువాత స్వామివారికి మధుపర్కం సమర్పించబడిన తరువాత శ్రీ స్వామిఅమ్మవార్లకు వస్త్రాలను సమర్పించి బాషికధారణ చేస్తారు. ఆ తరువాత గౌరీపూజ జరిపించబడుతుంది. తరువాత స్వామిఅమ్మవార్ల మధ్య తెరసెల్లను ఏర్పరచి మహాసంకల్పం పఠనం చేయబడుతుంది.అనంతరం సుముహర్త సమయంలో స్వామిఅమ్మవార్లకు జీలకర్ర,బెల్లం సమర్పిస్తారు.ఆ తరువాత



మాంగల్యపూజను జరిపించి అమ్మవారికి మాంగల్యధారణ జరిపించబడుతుంది.తరువాత తలంబ్రాలు,బ్రహ్మముడి కార్యక్రమాలను జరిపి భక్తులకు తీర్థప్రసాద వితరణ,ఆశీర్వచనాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు సి.మధుసూదన్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ జి.రవి, అర్చకులు,వేదపండితులు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్ ఘన విజయం పట్ల సంబరాలు

**– మోడీ గ్రాఫ్ పడిపోయింది**
**– కాంగ్రెస్ ఇంచార్జ్ నీలకంతప్ప**

**ఆదోని రూరల్, మేజర్‌న్యూస్ :** బిజెపి జమ్మిక్కులను డబల్ ఇంజన్ పార్టీలను ఓడించి ప్రధానమంత్రి నరేంద్రమోడీ గ్రాఫ్‌ను పడిపోయేటట్లు చేశారని కాంగ్రెస్ ఇంచార్జ్ నీలకంఠప్ప పేర్కొన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ విజయకేతనం ఎగరవేయడం పట్ల ఆదివారం కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ ఇంచార్జ్ నీలకంఠప్ప అధ్యక్షతన కార్యకర్తలకు, నాయకులకు స్వీట్లు పంపిణీ చేస్తూ, కార్యాలయం నుండి భీమాస్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి బాణసంచ పేల్చి సంబరాలు నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ, రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర కాంగ్రెస్ విజయానికి నాంది అన్నారు. ప్రధానమంత్రి, హోంమంత్రి, జాతీయ అధ్యక్షుడు అనేక సభలలో హామీలను ఇచ్చిన వీరి జమ్మిక్కులు ఇక సాగవన్నారు. 2024 ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం తథ్యమన్నారు. కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దీలిప్‌డోకా, యువజన రాష్ట్ర అధ్యక్షుడు మారుతిరావు, యువజన అధ్యక్షుడు దేవిశెట్టి వీరేష్, పట్టణ కార్యదర్శి సాయినాథ్, శ్రీనిత్, ఐఎన్‌టీయుసీ జిల్లా ఉపాధ్యక్షుడు జయరాం,మద్దిలేటి, రామన్న యాదవ్, మాణిక్యరాజు, నిస్సార్ అహ్మద్, గోవిందు, మోహన్‌రెడ్డి, పాల్గొన్నారు.

# రైతులను అన్నివిధాలుగా ఆదుకుంటున్న వైసీపీ

**ఆదోని, మేజర్‌న్యూస్ :** రైతులను అన్నివిధాలుగా ఆదుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వమని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని ఆడిటోరియంలో అసైనుమెంట్ వ్యవసాయభూముల పట్టాలు, ఇనాం, ఎల్‌పిఎస్ రుణ విముక్తి పత్రాలు వ్యవసాయ స్వేచ్చ సంపూర్ణ భూమి హక్కుల పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలో వ్యవసాయ రంగాల్లో అధిక ప్రాధాన్యతను రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తుందన్నారు. రైతులకు పెట్టుబడుల సహాయంగా రైతు భరోసా ద్వారా రూ.13వేలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందిస్తుందన్నారు. అనుకోని పరిస్థితిలో పంట నష్టం వాటిల్లితే పంట నష్ట భీమా ద్వారా రైతులకు పరిహారం అందజేస్తుందన్నారు. రెవిన్యూ శాఖలో అనేకమైన విప్లవాత్మకమైన మార్పులు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. అనంతరం రైతులకు రుణ విముక్తి పత్రాలను, సంపూర్ణ భూ హక్కు పత్రాలను సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సి మధుసూదన్ చేతులమీదుగా పంపిణీ చేశారు. తహశీల్దార్ వెంకటలక్ష్మీ, డిప్యూటీ తహశీల్దార్ రజినీకాంత్‌రెడ్డి, రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



మహానందీశ్వరుని సన్నిధిలో

# కర్నాటక ఐజి పూజలు

**మహానంది, మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో కర్నాటక ఐజి అశ్వనీ కుమార్ శర్మ కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. క్షేత్రానికి వచ్చిన వీరికి ఆలయ మర్యాదలతో అధికారులు స్వాగతం పలికారు. అనంతరం వారు శ్రీ కామేశ్వరీ సమేత మహానందీశ్వర స్వామి వార్లకు అభిషేకార్చన పూజలు నిర్వహించారు. వేదపండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేయగా ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి శేషవస్త్రంతో, జ్ఞాపికతో సత్కరించారు.



మహానంది పుణ్యక్షేత్రంలో ఐజిని సత్కరిస్తున్న దృశ్యం

# ఆళ్లగడ్డలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సంబరాలు

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** ఆదివారం వెలువడిన తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజ యం సాధించిన సందర్భంగా ఆళ్లగడ్డ కాంగ్రెస్ నాయకులు బాణాసంచా పేల్చి, స్వీట్లు తినిపించుకుని సంబరాలు చేసుకున్నారు. నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు లక్ష్మి నరసింహ యాదవ్ ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుల మరియు కార్యకర్తల, సంబరాలు అంబరాంటాయి. బాణాసంచా విజయ కేరింతలతో ర్యాలీ నిర్వహించారు. ఆళ్లగడ్డ మండల అధ్యక్షులు బరగోడ్ల హుస్సేన్ బాషా, శంసుల్ హాక్ , పసుపులేటి నరసింహుడు, పాపాజి, సంజీవ కుమార్,మహబూబ్ బాషా,వలి,రఫీ, ఖాసీం, అన్సర్, సిద్దు, ఖాజా, సుభాన్, రాము తదితరులు పాల్గొన్నారు.

# నేడు ముస్లింల ఆత్మీయ సమ్మేళనం

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని స్థానిక రామలింగారెడ్డి కళ్యాణ మండపంలో నేడు ముస్లింల ఆత్మీయ సమ్మేళనం జరిగి ఉన్నది. భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో జరిగే ఈ ముస్లింల సమ్మేళనానికి శాసనమండలి స్పీకర్ ఎంఎస్ షరీఫ్ హాజరుకానున్నారు. ప్రతి ముస్లిం సోదరుడు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని భూమా అఖిలప్రియ ఒక ప్రకటనలో కోరారు.

# నంద్యాల హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** హెచ్ డి ఎఫ్ సి బ్లడ్ డొనేషన్ డ్రైవ్ లో భాగంగా దేశవ్యాప్తంగా అన్ని హెచ్ డిఎఫ్ సి బ్యాంకు సిబ్బంది ఆధ్వర్యంలోప్రతి ఏటా డిసెంబర్లో బ్లడ్ డొనేషన్ డ్రైవ్ నిర్వహించడం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా నంద్యాల గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్‌లో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించామని నంద్యాల హెచ్ డిఎఫ్‌సి బ్యాంక్ మేనేజర్ హరి బాబు, అసిస్టెంట్ బ్యాంక్ మేనేజర్ హుసేన్ భాషా తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో 95 మంది స్టూడెంట్స్ స్వచ్ఛందంగా పాల్గొన్నారు. రక్తదాతలకు బ్యాంక్ కోచింగ్ చైర్మన్ దస్తగిరి రెడ్డిచేతుల మీదుగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ తరుపున ప్రశంసా పత్రాలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ డిప్యూటీ మేనేజర్ విష్ణు వర్ధన్, సీనియర్ మేనేజర్ మోహన్ రెడ్డి, జిల్లా ప్రభుత్వ వైద్యశాల రక్తనిధి సిబ్బంది పాల్గొన్నారు.

# ఏకాగ్రత పెంపొందించే క్రీడ విలు విద్య

**– సీనియర్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్‌శర్మ**



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ఏకాగ్రత పెంపొందించే క్రీడ విలు విద్య అని సీనియర్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్‌శర్మ అన్నారు.కర్నూలు నగరంలోని స్పోర్ట్స్ అథారిటీ మైదానంలో జరిగిన కార్యక్రమంలో ఈ నెల 10వతేదీ నుంచి 12వతేదీ వరకు అహ్మదబాద్‌లో జరిగే జాతీయ స్థాయి అర్చరీ పోటీలకు ఎంపికైన వెన్నెలు, అలెక్స్ మ్యాథ్‌లను డాక్టర్ శంకర్‌శర్మ అభినం దించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలు విద్య మన దేశ ప్రాచీన సంప్రదాయ క్రీడ అన్నారు. విలువిద్య క్రీడలో సాధణ చేయడం వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత పెరిగి చదువులోనూ రాణించే అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల సానుకూల ధృక్పథం మెరుగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అర్చరీ సంఘం కార్యదర్శి నాగరత్నమయ్య పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో నాయకులు

**కోసిగి మేజర్ న్యూస్:** కౌతాళం మండల పరిషత్ కార్యాలయంలో ఏఓగా పనిచేస్తున్న సత్యన్న కుమారుడి వివాహానికి వైకాపా నాయకులు హాజురు కావడం జరిగింది. ఏఓ సత్యన్న కోసిగి మేజర్ పంచాయితీ కార్యదర్శిగా పనిచేస్తూ ఏఓ ప్రమోషన్ రావడంతో కౌతాళంకు బదిలీకావడం జరిగింది. అయితే ఆదివారం ఆయనకుమారుడు సాయిరాంతేజ, హిందుబ్రాహ్మణిల రిషప్షన్ వేడుకల్లో వైకాపా నాయకులు మురళీరెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే వైకాపా నాయకులు నాడుగేని నరసింహులు, ఇల్లూరి ఆదినారాయణశెట్టి, హొళగుంద కోసిగయ్య, మాణిక్యరాజు, షంషుద్దీన్ కాంట్రాక్టర్ నాగరాజు, కురువ మల్లయ్య, ఎరుకుల లక్ష్మన్న, అర్లబండ భాష పాల్గొన్నారు.

# కలలుగన్న తెలంగాణా కాంగ్రెస్‌తో సాకారం

**– మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జావిద్**

**బండిఆత్మకూరు రూరల్, మేజర్‌న్యూస్ :** తెలంగాణా రాష్ట్రంలో నిన్న జరిగిన ఓట్ల లెక్కింపులో కాంగ్రెస్ పార్టీ అత్యధిక సీట్లు గెలుచుకోవడం పట్ల బండిఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జావిద్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆదివారం బస్టాండు ఆవరణలో కేక్ కట్ చేసి బాణాసంచాలు పేల్చుతూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో మంది వీరుల త్యాగాల వల్ల ఏర్పడిన తెలంగాణాలో గత పదేళ్లుగా రాక్షస పాలన సాగిందని అన్నారు. ప్రజలు తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇవ్వడం జరిగిందన్నారు. తెలంగాణా నిరుద్యోగ యువత, బడుగు బలహీన వర్గాల సంక్షేమంతో పాటు మానిఫెస్టోలోని ఆరు సంక్షేమ పథకాలను అందించేలా పార్టీ ప్రణాళిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సులేమాన్, అన్సర్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు నమోదుకు 128 దరఖాస్తులు

**పాములపాడు మేజర్ న్యూస్ :** నూతన ఓటు నమోదుకి 128 దరఖాస్తులు వచ్చినట్లు తహసిల్దార్ రత్న రాధిక తెలిపారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 కు సంబంధించి ఈ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో పోలింగ్ బూత్ల వద్ద రెండు రోజులుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బూత్ లెవెల్ అధికా రులు ఆయాబూతుల వద్ద ప్రజల నుంచి ఓటరుగా నమోదుకు ఫారం 6 పురుషులు 69 మంది మహిళలు 59 ఓట్లు తొలగింపునకు ఫామ్ 8 పురుషులు 23 మహిళలు 18 చొప్పు న దరఖాస్తులు వచ్చాయని చెప్పారు.

# దేశంలో కాంగ్రెస్ గ్రాఫ్ పెరుగుతుంది..!

**ఎన్ ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు వీరేష్ యాదవ్**


సంబరాలు చేసుకుంటున్న దృశ్యం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయంతో కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగంఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు వీరేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలోని శివ సర్కిల్లో టపాసులు కాల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఈయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమని తెలిపారు. ఆంధ్రలో కూడా ప్రజలు రైతులు యువత విద్యార్థులు కాంగ్రెస్ రావాలని కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్తోనే దేశ అభివృద్ధి రాష్ట్రాల అభివృద్ధి సాధ్యమని తెలిపారు. దేశంలో కాంగ్రెస్ గ్రాఫ్ అమోతంగా పెరుగుతుందని తెలిపారు. తెలంగాణ గెలుపుతో ఆంధ్రలో కూడా ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనంత కుమార్, రాజ్, సుధాకర్, బాలు, వికాస్, భాష, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాపై అప్రమత్తంగా ఉండండి

**టిడిపి రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ**


ఓటర్ నమోదు వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

**డోన్రూరల్, మేజర్న్యూస్:** ఓటరు జాబితా పై ప్రత్యేక దృష్టి సారించి అప్రమత్తంగా ఉండాలని టిడిపి బూత్ లెవెల్ ఏజెంట్లకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ సూచించారు. డోన్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం మండలంలో జరిగినటువంటి ఓటర్ వెరిఫికేషన్లో భాగంగా ప్రత్యేక ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డోన్ మండల టిడిపి అధ్యక్షులు సలీంద్రశ్రీనివాసులుయాదవ్, అబ్బిరెడ్డిపల్లె గోవిందు, మిద్దెపల్లె గోవిందు, సీసంగుంతల గోవిందు, తెలుగు యువత అధ్యక్షులు కాశీవిశ్వనాథ్, టిడిపి గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# ఓటు నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలి

**– తహశీల్దార్ పుల్లయ్య యాదవ్**

**జూపాడుబంగ్లా, మేజర్న్యూస్ :** మండల పరిధిలోని గ్రామాల్లో బిఎల్ఓలుగా విధులు నిర్వహిస్తున్న వారు 18 సంవత్సరాలు నిండిన వారందరూ రానున్న ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేలా, ఓటరుగా నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలని తహశీల్దార్ పుల్లయ్య యాదవ్ బిఎల్ఓలకు సూచించారు. ఆదివారం మండలంలోని మండ్లెం గ్రామంలో ఓటు నమోదు కేంద్రాలను తహశీల్దార్ పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో ఉన్న డబుల్ ఎంట్రీలు, మరణాలపై కుటుంబ సభ్యుల స్టేట్మెంట్ తీసుకుని ఓటరు జాబితా నుంచి తొలగించాలని అన్నారు. అలాగే పిఎస్ఈ, డిఎస్ఈలను త్వరగా కరెక్ట్ చేసి నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓలు ఈశ్వరయ్య, మౌలాలి, బిఎల్ఓలు పాల్గొన్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్ విజయం.. పాములపాడులో సంబరాలు

**పాములపాడు ,మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా పాములపాడు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ రామసుబ్బయ్య ఆధ్వర్యంలో పాములపాడు పోలీస్ స్టేషన్ దగ్గర నుండి బస్టాండ్ సర్కిల్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్దకు బైకులతో ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు టపాసులు పేల్చారు అనంతరం కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో మార్పు వచ్చిందన్నారు కాబట్టే తెలంగాణలో కాంగ్రెస్ ఘన విజయం సాధించిందని ఆ పార్టీ నాయకులు అన్నారు రాబోయే రోజుల్లో కూడా ఆంధ్రప్రదేశ్లో కూడా పార్టీ బలోపితమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ



కార్యక్రమంలో బొజ్జల రవిబాబు, ఇబ్రహీం, నూర్ భాషా,మా భాష, నాగేశ్వరరావు, పెద్ద సుబ్బయ్య, వాసు, రవీంద్ర, అంబన్న, కాజా, నాగ శేషన్న తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా కురువ సంఘాన్ని బలోపేతం చేసుకుందాం

**సంఘం అధ్యక్షులు కైప విజయకిరణ్**

**విజయవంతమైనకురువ సంఘ కార్తీక మాస వనభోజన కార్యక్రమము**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** రాజకీయాలకు అతీతంగా కురువ సంఘాన్ని బలోపేతం చేసుకుందామని సంఘం అధ్యక్షులు కైప విజయకిరణ్ పేర్కొన్నారు. ఆదివారం ప్రథమ నంది దేవస్థాన లో కురువ సంఘ కార్తీక మాస వనభోజన కార్యక్రమము విజయవంతం అయినదని సంఘంఅధ్యక్షులు కైప విజయకిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 70 సంవత్సరాలు దాటిన 33 మందిని వయోవృద్ధులనుఘనంగాసన్మానించారు. అంతేకాకుండా మహిళలకు లక్కీ డీప్ ద్వారా 20 మందికి మెమొంటోలు ఇవ్వడం జరిగిందని అలాగే 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ లో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు దాదాపు 15 మందికి నగదు బహుమతితో పాటు విద్యార్థినీ విద్యార్థులను మరియు తల్లిదండ్రులను సన్మానించడం జరిగిందని తెలిపారు. ఈ సంవత్సరము నంద్యాల పట్టణానికి మాత్రమే పరిమితమైన కురువ సంఘ వనభోజన కార్యక్రమాన్ని వచ్చే సంవత్సరము జిల్లా వ్యాప్తంగా యున్న కురువ సంఘ సభ్యులను అందరినీ కలుపుకొని భారీ ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించాలనితీర్మానించడం జరిగిందని తెలిపారు. విజయవంతం కావడానికి కృషిచేసిన సంఘ సభ్యులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి కురువ సంఘం సభ్యుల కమిటీ ధన్యవాదాలు తెలిపారు.

# కాంగ్రెస్కు పట్టం కట్టిన తెలంగాణ ప్రజలకు కృతజ్ఞతలు

**కాంగ్రెస్ పార్టీ డోన్ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గార్లపాటి మద్దిలేటిస్వామి**

**డోన్, మేజర్న్యూస్:** 2023 సార్వత్రిక ఎన్నికలలో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం ఎంతో సంతోషకరంగా ఉందని, తెలంగాణ ప్రజలకు ఒకొక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు అని కాంగ్రెస్ పార్టీ డోన్ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గార్లపాటి మద్దిలేటిస్వామి అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో విజయం సాధించిన శుభసందర్భంగా ఆదివారం పట్టణంలోని పాతబస్టాండ్ గాంధీ సర్కిల్ వద్ద బాణ సంచాకాల్చి, ప్రజలకు స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ డోన్ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామి మాట్లాడుతూ తెలంగాణలో మాదిరిగానే ఆంధ్రప్రదేశ్లో కూడా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కడితే ఏపికి ప్రత్యేక హోదా, రైతులకు మూడు లక్షల వరకు రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. కావున రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్లో కూడా ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి


సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

కార్యదర్శి ఉన్నిగొర్ల జనార్ధన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.నాగరాజు, డోన్ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హనుమాన్, నాయకులు జి.తిరుపాల్, శేషమణి, నాగశేషు, జి.శంకర్, యేసురత్నం, మధు, చందు, ప్రశాంత్. పి.నాగమద్ది, విష్ణు, మోహన్, సూరి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# భూ హక్కుల చట్టాన్ని రద్దు చేయాలి

**– బార్ అసోసియేషన్ అధ్యక్షుడు**

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ భూ హక్కుల చట్టం 27/2023ను తక్షణమే రద్దు చేయాలని ఐఏఎల్ జిల్లా అధ్యక్షుడు కృష్ణయ్య పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలకు మూల స్థంభమైన న్యాయ వ్యవస్థలో న్యాయమూర్తుల తీర్పులను త్వరగా చెప్పడానికి అధిక సంఖ్యలో జడ్జిలను నియమించుకొని న్యాయ వ్యవస్థను ప్రజలకు దూరం చేసేందుకు భూ కబ్జాదారులకు వరంగా మారనున్న ఏపి భూ హక్కుల చట్టం 27/2023ను తీసుకురావడం సరైంది కాదన్నారు. తక్షణమే ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.



# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

**500 మంది దివ్యాంగులకు నూతన వస్త్రాల పంపిణీ**

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నంద్యాల ఐఎంఏ మహిళా విభాగం,నంద్యాల లయన్స్ క్లబ్ సంయుక్త సహకారంతో ఆదివారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం కసెట్టి సుబ్బమ్మ బాలాజీ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి ,శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పి.దస్తగిరిరెడ్డి వముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి,నంద్యాల ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ వసుధ, నంద్యాల ఐఎంఏ మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ కల్పన, మిషన్ పింక్ హెల్త్ అధ్యక్షురాలు డాక్టర్ అరుణ కుమారి కార్యదర్శి డాక్టర్ శైలజ, మహిళా విభాగం ప్రతినిధులు డాక్టర్ నాగమణి,డాక్టర్ నర్మదా, డాక్టర్ మాధవి,లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పీవీ సుధాకర్ రెడ్డి, సోమేశుల నాగరాజు కోశాధికారి మామిళ్ల నాగరాజు, బాలాజీ కళ్యాణ మండపం చైర్మన్ కశెట్టి కృష్ణమూర్తి, నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు సుబ్బారెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ రమణయ్య, కార్యదర్శి చలపతి, ఉపాధ్యక్షులు వెంకటరావు , మాజీ అధ్యక్షులు హనీఫ్ ఖాన్, లయన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ సహదేవుడు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 500 మంది దివ్యాంగులకు నూతన వస్త్రాలను, దీర్ఘకాలిక జబ్బులకు నెలవారి మందులు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ప్రపంచ వికలాంగుల దినోత్సవం ప్రతి ఏటా వెయ్యి మందితో నిర్వహించే వారమని, ఈసారి 500 మందితో పట్టణంలో ఉన్న వారితో నిర్వహించామని, నంద్యాల జిల్లా చుట్టుపక్కల ప్రాంతాల కు చెందిన 100 మంది దివ్యాంగులకు ప్రతినెల సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. దివ్యాంగులకు ఏ సమస్యలు వచ్చినా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. డాక్టర్ రామకృష్ణారెడ్డి డాక్టర్ దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో స్వశక్తితో ముందుకు సాగాలని అందుకు ప్రతి ఒక్కరూ సహకరిస్తారని కోరారు. మెప్మా అధికారి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులు పొదుపు గ్రూపుల్ని ఏర్పాటు చేసుకుని అభివృద్ధి పథంలో కొనసాగాలని తమ సహకారం ఉంటుందని అన్నారు. రమణయ్య మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకరిస్తున్నాయని అయితే వీరి సంక్షేమానికి కేటాయించే బడ్జెట్ నిధులు పెంచాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. దివ్యాంగుల పెన్షన్ 3000 నుండి 6000 వరకు పెంచాలని రాజకీయ పక్షాలకు నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం తరపున విజ్ఞప్తి చేశారు. డాక్టర్ సహదేవుడు, డాక్టర్ అనిల్, డాక్టర్ వసుధ,డాక్టర్ కల్పన,డాక్టర్ అరుణకుమారి ,డాక్టర్ నాగమణి, డాక్టర్ శైలజ,డాక్టర్ మాధవి,డాక్టర్ మణిదీప్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, భవనాసి నాగ మహేష్ ప్రసంగిస్తూ దివ్యాంగుల సంక్షేమానికి రూ సహకారం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వసుధ, డాక్టర్ నాగమణి, డాక్టర్ నర్మదా, డాక్టర్ కల్పన, డాక్టర్ మాధవి ,డాక్టర్ శైలజ, డాక్టర్ అనూష,డాక్టర్ తనూజ, డాక్టర్ జ్యోతి, డాక్టర్ భారతి, సింధు, డాక్టర్ మణిదీప్, సుధాకర్ రెడ్డి ,సోమేశుల నాగరాజు ,మామిళ్ళ నాగరాజు, రైల్వే వెంకటేశ్వర్లు ,కసెట్టి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేసి ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ప్రారంభిస్తున్న నంద్యాల మహిళా వైద్య విభాగం

# దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి ప్రోత్సాహం


మాట్లాడుతున్న జేసీ నారపురెడ్డి మౌర్య

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉండి వారికి అవసరమైన ప్రోత్సాహం అందజేయడం జరుగుతుందని జేసీ నారపురెడ్డి మౌర్య అన్నారు. ఆదివారం నగరంలోని రాజ్‌విహార్ కూడలిలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన 64వ అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జేసీ నారపురెడ్డి మౌర్య, మెప్మా పీడీ నాగశివలీల, విభిన్నప్రతిభావంతులు, సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు రయీజ్‌ఫాతిమా, డీఎస్పీ మహబూబ్‌బాష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ దివ్యాంగులలో ఉన్న అసాధారణమైన ప్రతిభ ఆధారంగా వారిని దివ్యాంగులకు బదులుగా విభిన్నప్రతిభావంతులు అని పిలవడం జరుగుతుందన్నారు. విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం అన్ని రకాలుగా చేయూత అందిస్తుందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన వారికి మెమోంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ బి.వై.రామయ్య, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ విజయమనోహరి, కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, స్టేట్ అడ్వైజరీ బోర్డు కమిటీ ప్రెసిడెంట్ రమేష్, అధికారులు పాల్గొన్నారు.

# అర్ధాంతరంగా ఆగిన నాడు నేడు నిర్మాణ పనులు

★ సిమెంట్ లేక ఆగిపోయిన తరగతి గదులు..


అర్ధాంతరంగా ఆగిపోయిన తరగతి గదుల ఇవే

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** హొళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాడు నేడు పథకం కింద రూ.2.36 కోట్లతో 20 తరగతి గదుల నిర్మాణ పనులు అర్థాంతరంగా ఆగిపోయాయి.కింద 10,పైన 10 తరగతి గదులను నిర్మాణం చేయాల్సి ఉండగా పనులకు సిమెంట్ లేకపోవడం కారణంగా పనులు నిలిచిపోయాయి.వచ్చిన సిమెంట్‌తో రూఫ్ వే వరకు మాత్రమే పనులను నిర్మించి పనులను నిలుపుదల చేశారు.పనులు ఆగిపోవడంతో వెంటనే సిమెంట్‌ను తెప్పించాలని కమిటీ సభ్యులు ఇంజినీయర్‌కు చెప్పిన ఇంతవరకు సిమెంట్ రాలేదన్నారు.ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడుని సంప్రదిస్తే సిమెంట్ వస్తే పనులను యధావిధిగా కొనసాగుతాయన్నారు.ఇప్పటికైనా వెంటనే సిమెంట్‌ను అందించి నిర్మాణ పనులను వేగవంతం చేసి తరగతి గదులను పూర్తి చేయాలని కమిటీ సభ్యులు కోరుతున్నారు.

# అధికారం చేపట్టబోతున్నాం..ప్రజలకు అండగా నిలుస్తాం

**వచ్చే ఎన్నికలలో వైకాపాకు ప్రజలే బుద్ధి చెబుతారు**

**డోన్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి**

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** 2024 సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టబోతుందని, ప్రజలకు అండగా నిలుస్తామని, రాబోయే ఎన్నికలలో ప్రజలే వైయస్ఆర్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని డోన్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి అన్నారు. బాబు ష్యూరిటీ...భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని టిడిపి పట్టణ అధ్యక్షులు భూశెట్టి చిన్నసుంకయ్య ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని మంగళగేరిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డోన్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగళగేరిలోని ఇంటింటికి తిరుగుతూ రాబోయే రోజులలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే మేనిఫెస్టోను కరపత్రాల రూపంలో ప్రజలకు అందించి, పథకాలు, అభివృద్ధి గురించి వివరించారు. అనంతరం ధర్మారం మన్నె సుబ్బారెడ్డి ప్రజలతో మాట్లాడుతూ ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి నియోజకవర్గంలోని గ్రామాలలోని ప్రజల సమస్యలను గాలికొదిలేశారని, ప్రజలు సమస్యల కోసం ఆయన దగ్గరికి వెళ్లిన సమయంలో, ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక పాలన గురించి వివరిస్తే వారికి సమాధానం చెప్పలేక రోడ్ల ప్రారంభోత్సవాలంటూ తిరుగుతున్నారని ఆరోపించారు. ప్రజలు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పలేని స్థాయిలో వైకాపా ఉందని, కావున రాబోయే రోజులలో ప్రజలు తమ ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైకాపా పాలనలో ఆర్థికపరిస్థితి దారుణంగా ఉందని, మరల రాష్ట్రం ఆర్థికంగా ఎదగాలంటే ఒక్క నారా చంద్రబాబునాయుడితోనే సాధ్యపడుతుందన్నారు. అందుకే 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించుకుందామని ప్రజలకు వివరించారు. మండల టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, నంద్యాల జిల్లా టిడిపి బీసి అధికార ప్రతినిధి రామ్మోహన్‌యాదవ్, నాయకులు గద్దం అంకిరెడ్డి, జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఖాజా, సుధాకర్‌గుప్తా, ప్యాపిలి మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి మెట్టుపల్లె సుదర్శన్, ప్రిన్సిపాల్ మధు, క్లస్టర్ ఇంచార్జ్ షరీఫ్, మధుసూదన్, వాణిజ్య కమిటీ నాయకులు మౌలాలీరెడ్డి, గండికోట పెద్దరామాంజినేయులు, ఐటిడిపి నాగేంద్రయాదవ్, బాలిరెడ్డి, జిక్కిరెడ్డి గోపాల్‌రెడ్డి, జిక్కిరెడ్డి రామిరెడ్డి, రంగారెడ్డి, పుల్లయ్య, శీను, కమలాకర్, రాజు, ప్రతాప్‌రెడ్డి, వలి, జనసేనా మధు, చంద్ర, సుంకన్న, కోటప్పరెడ్డి, సీబిల్లి రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న మన్నె సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు

# క్రీడా రంగ అభివృద్ధికి సీఎం జగన్ కృషి

**– ప్రతిభావంతులను గుర్తించేందుకు రూ.100కోట్లతో ఆడుదాం ఆంధ్ర**

**– నగర మేయర్ బి.వై.రామయ్య**



మాట్లాడుతున్న మేయర్ బి.వై.రామయ్య

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో క్రీడారంగ అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని వైసీపీ జిల్లా అధ్యక్షుడు, నగర మేయర్ బి.వై.రామయ్య అన్నారు. ఆదివారం నగరంలోని దేవి ఫంక్షన్ హాల్‌లో ఏబీ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన దక్షిణాది రాష్ట్రాల కరాటే ఛాంపియన్‌షిప్‌కు బి.వై.రామయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. దాదాపు ఐదు రాష్ట్రాల నుంచి 650మంది కరాటే క్రీడాకారులు హాజరు కాగా 128బంగారు, 63సిల్వర్, 13బ్రాంజ్ పతకాలతో మేయర్ కప్ ఆంధ్రకే సొంతం కావడం విశేషం. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రభుత్వం రూ.100కోట్లతో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. క్రీడా సంస్థలు నిర్వహించే టోర్నమెంట్ వల్ల క్రీడాకారుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతాయని అభిప్రాయపడ్డారు. క్రీడల వల్ల శారీరక ధృడత్వంతోపాటు ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో వారికి రిజర్వేషన్లు ఉంటాయన్నారు. కర్నూలులో క్రీడాకారుల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. 5 రాష్ట్రాల స్థాయి టోర్నమెంట్ కప్‌కు తన పేరును పెట్టడంపై మేయర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ సంస్థ కార్యదర్శి ఫయాజ్ పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలను సబ్ కలెక్టర్ తనిఖీ


ఓటరు నమోదును తనిఖీ చేస్తున్న సబ్ కలెక్టర్

**ఆదోని, మేజర్‌న్యూస్ :** స్పెషల్ సమ్మరి రివిజన్ 2024లోభాగంగా ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఆదివారం మండలంలోని మండిగిరి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, విద్యాలయ పాఠశాలలో నిర్వహిస్తున్న క్యాంపెనింగ్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి నూతన ఓటరు నమోదు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఓటరు కార్డుకు సంబంధించి ఏదైనా సమస్యలున్న పరిష్కరించాలన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ రైతులకు, ప్రజలకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

# శ్రీశైలం చేరుకున్న మంత్రి సీదిరి అప్పలరాజు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్ల దర్శనార్థమై రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు ఆదివారం రాత్రి శ్రీశైలం చేరుకున్నారు.అతిథి గృహం వద్ద మంత్రికి దేవస్థానం ఈవో పెద్దిరాజు పుష్ప గుచ్చం అందించి స్వాగతం పలికారు. కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించుకోనున్నారు.



# హాలహర్వి చర్చి నిర్మాణానికి రూ.50వేలు విరాళం

**మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్ :** నందవరం మండల పరిధిలోని హాలహర్వి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న చర్చి నిర్మాణానికి మంత్రాలయం మండల పరిధిలోని బుధూరు గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకులు బుజ్జి జక్కయ్య రూ.50వేలు విరాళంగా సంఘ పెద్దలకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, క్రైస్తవులకు అన్నివిధాలుగా ఆదుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో సంఘం పెద్దలు దాసు, ప్రభుదాస్, భాస్కర్, రాజు,ఆనందబాబు, శాంత రాజు, దావీదు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులు ఐక్యతతో సంఘటితం కావాలి

**– మూలమఠంలో ఆర్యవైశ్యుల వనభోజనాలు**

**– సంఘం అభివృద్ధిపై చర్చించుకున్న పెద్దలు**

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**

రాష్ట్రంలోని ఆర్యవైశ్యులు ఐక్యతతో సంఘటి తం కావాలని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ ప్రథమ అధ్యక్షులు జయంతి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. నంద్యాల పట్టణ శివారులోని మూలమఠంలోని శ్రీభీమలింగేశ్వరస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన కార్తీక వనభోజనాలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బాలాజీ కాంప్లెక్స్ నిర్వాహకులు బింగు మళ్ళ శ్యామ్‌సుందర్ గుప్త, కౌన్సిలర్ శ్యామ్‌సుందర్‌లాల్, కశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీక వనభోజనాలకు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్తీక మాసంలో శివయ్యకు దీపాలు వెలిగించారు.పిల్లలు, పెద్దలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రధానంగా చిన్నారుల భక్తి పాటలు పాడి పెద్దలను మంత్రముగ్ధులను చేశారు. భరతనాట్యం చిన్నారులు లయబద్ధంగా చేసి అబ్బురపరిచారు. మహిళలు ఉత్సాహం నింపడానికి వివిధ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. అనంత రం ఆయన మాట్లాడుతూ కార్తీక వనభోజనాల్లో అందరూ పాల్గొన్న విధంగా అన్ని కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాజకీయంగా అడుగులు వేయాలని, రాజకీయాల్లో పోటీ చేసేవారికి మనమందరం మద్దతు ఇవ్వాలని అన్నారు. మనము ఎవరిజోలికి వెళ్లమని, మన జోలికి వస్తే తగ్గేది లేదన్నారు. రాష్ట్రంలో బాలాజీ కాంప్లెక్స్‌లో ఇండిపెండెంట్‌గా పోటీ చేసి ఖండే శ్యామ్‌సుందర్ లాల్ గెలిచి అందరి దృష్టిని ఆకర్షించారన్నారు. ఆత్మకూరులో ఆర్యవైశ్యులు ఒకటి కావడంతో మున్సిపల్ వైస్ చైర్మన్ పదవి పువ్వాడి భాస్కర్‌కు మంచి పదవి లభించిందని అన్నారు. ఎన్నికల్లో ఆర్యవైశ్యులు శాసించే స్థాయిలో ఉన్నారని గుర్తు చేశారు. అనంతరం పెద్దలను గౌరవంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో ఖండే ఆనంద్ గురూజీ, కంభం శ్రీనివాసులు, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.


ఆర్యవైశ్య చిన్నారులకు బహుమతులు పంపిణీ చేసిన ఆర్యవైశ్య ప్రముఖులు